జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 204 విశాఖపట్నం | శనివారం 25 మార్చి 2023 | 8 పేజీలు | వెల : 5.00

# ఐటీ స్కామ్‌లో చంద్రబాబుకు ముడుపులు..

## ఎస్సీలు నన్ను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నారు.. వారికి అన్యాయం జరగదు

## అసెంబ్లీ సాక్షిగా సంచలన వివరాలు వెల్లడించిన ముఖ్యమంత్రి జగన్..



అమరావతి: నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ అవినీతికి పాల్పడ్డారంటూ అసెంబ్లీ సాక్షిగా సీఎం జగన్ సంచలన ఆరోపణలు చేశారు. అంతేకాదు.. అందుకు సంబంధించిన పూర్తి వివరాలను సభలో వివరించారు. శుక్రవారం నాడు అసెంబ్లీలో ప్రసంగించిన సీఎం జగన్.. చంద్రబాబు పాలనలో అవినీతే టార్గెట్‌గా సంచలన వివరాలు వెల్లడించారు. షాపూర్జీ పల్లోంజి సంస్థకు రూ. 8 వేల కోట్ల కాంట్రాక్టులు ఇచ్చి రూ.143 కోట్లు వసూలు చేశారన్నారు సీఎం జగన్. పల్లోంజి ప్రతినిధిగా మనోజ్ వాసుదేవ్, చంద్రబాబు తరపున ప్రతినిధిగా ఆయన వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాస్.. ఈ ఇద్దరి మధ్యవర్తిత్వంతో డబ్బులు చేతులు మారాయని వెల్లడించారు సీఎం జగన్.షెల్ కంపెనీల ద్వారా ఈ నిధులను మళ్లించినట్లు చెప్పారు. దుబాయ్‌లో చంద్రబాబుకి రూ.15 కోట్లు చెల్లింపులు జరిగాయని, మొత్తంగా చంద్రబాబు, టీడీపీకి రూ. 143 కోట్లు చేరాయని ఆరోపించారు సీఎం జగన్. మనోజ్, శ్రీనివాస్ ఇళ్లలో ఐటీ సోదాల అనంతరం ఇన్విస్టిగేషన్ వింగ్ అప్రైజల్ రిపోర్ట్ ఇచ్చిందని, దీని ఆధారంగానే భారీగా డబ్బు చేతులు మారినట్టు గుర్తించారన్నారు సీఎం జగన్. 5 శాతం వసూళ్లు చేసేలా పక్కా ప్లాన్ చేశారన్నారు సీఎం జగన్. మొత్తం రూ. 2000 కోట్ల స్కామ్ జరిగినట్లు తెలుస్తోందని, ఇప్పటికే శ్రీనివాస్, మనోజ్‌ను విచారించిన ఐటీ శాఖ.. తాజాగా చంద్రబాబుకు కూడా నోటీసులు పంపిందని వెల్లడించారు సీఎం జగన్. చివరకు హైకోర్టు నిర్మాణంలో కూడా డబ్బులు చేతులు మారాయన్నారు సీఎం జగన్. సచివాలయం, అసెంబ్లీ, టిడ్కో హౌసింగ్ సహా అన్ని నిర్మాణాల్లో దోపిడీకి పాల్పడ్డారని.. ప్రజాధనం లూటీ అయిందన్నారు సీఎం. దుబాయిలో కూడా దిర్హామ్స్ రూపంలో మనీ చేతులు మారినట్టు తెలిపారు. ఐటీ శాఖ కూడా చంద్రబాబుకు నోటీసులు ఇచ్చారన్నారు. ఇటీవల బయటపెట్టిన స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో ఉన్న వ్యక్తులే ఇందులోనూ ఉన్నారని.. చంద్రబాబు టీమ్ అంతా కలిసి దోచుకున్నారని ఆరోపించారు సీఎం జగన్మోహన్‌రెడ్డి.

## త్వరలో.. రాజకీయ పార్టీగా

# పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

### పది లక్షల మంది సభ్యత్వంతో రాజకీయ పార్టీ ప్రకటన..

### బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోబెట్టడమే మా లక్ష్యం..

### పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా పలు వినూత్న కార్యక్రమాలను చేపడుతూ ముందుకు దూసుకెళ్తున్న పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి(పార్స్ )త్వరలో రాజకీయ పార్టీ గా ఆవిర్భావం చెందనుందని పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు ప్రకటించారు. పార్స్ ఆధ్వర్యంలో రేపు( మార్చి 26న) వంద కులాల ప్రతినిధులతో ఒకరోజు సదస్సు కార్యక్రమం నిర్వహించనుండగా ఆ కార్యక్రమం గురించి చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో 100 కులాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశామని, బహుజనులకు రాజ్యాధికారం రావాలని పోరాడుతున్న పార్స్ త్వరలోనే రాజకీయ పార్టీగా ప్రజల ముందుకు రానుందని, జనాభాలో అధిక సంఖ్యాకులైన మధ్యతరగతి వర్గం (బిసి) వారే ముఖ్యమంత్రి గా ఉండాలని, వారే పెద్దన్న పాత్ర పోషించి,పూలే అంబేద్కర్ ఆశయాలైన సమసమాజ స్థాపన కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల వారి శ్రేయస్సు కోసం పాటుపడాలని అన్నారు.బహుజన కులాల నాయకులు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో రాష్ట్రంలో బహుజనులకు రాజ్యాధికార సాధన కోసం తీసుకోవలసిన నిర్ణయాలపై రెండు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి ఈ సదస్సుకు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ఈ ఒక రోజు సదస్సు కు గ్రామ, మండల, నియోజకవర్గ, పార్లమెంటరీ స్థాయి నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన బహుజనులకు పిలుపునిచ్చారు.పూలే అంబేద్కర్ ఆలోచన విధానంతో ఉన్న ప్రతి ఒక్క పార్స్ సభ్యులు, బహుజనులు, అభ్యుదయవాదులు పార్స్ లోని 100 కులాల వారు,వారి కుల సంఘ నాయకులతో కలిసి ఈ కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

## బోయ, వాల్మీకి కులస్తులను ఎస్సీ, ఎస్టీల్లో చేర్చాలంటూ తీర్మానించిన రాష్ట్ర ప్రభుత్వం..

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలలో భాగంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలోని ప్రభుత్వ రెండు కీలక తీర్మానాలను ప్రవేశపెట్టింది. మొదట సీఎం జగన్ స్వయంగా మాట్లాడుతూ.. బోయ, వాల్మీకి కులస్తులను ఎస్టీల్లో చేర్చాలంటూ సభ ఎదుట తీర్మానించారు. ఈ క్రమంలో ఆయన ఇంకా మాట్లాడుతూ.. 'ఎస్టీలు నన్ను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారు. నా ప్రభుత్వంలో వారికి అన్యాయం జరగదు. పాదయాత్రలో ఇచ్చిన హామీల మేరకు ఈ తీర్మానానికి వచ్చామ'ని అన్నారు. ఇంకా తాను 2019 ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు చేపట్టిన పాదయాత్రలో ఎస్టీల్లో చేర్చాలని బోయ, వాల్మీకి కులస్థులు కోరారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బోయ, వాల్మీకి కులస్థుల స్థితిగతుల కోసం ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశామని తెలిపారు. రాయలసీమ జిల్లాల్లోని ఆయా కులాలు ఆర్థిక, సామాజిక స్థితిగతులను ఏకసభ్య కమిషన్ తెలుసుకుంది. ప్రభుత్వానికి కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగానే ఈ తీర్మానం ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు.

## అసెంబ్లీ నిరవధిక వాయిదా




ఏపీ అసెంబ్లీ నిరవధిక వాయిదా పడింది. ఈ అసెంబ్లీ సమావేశాలు మొత్తం 8రోజుల పాటు జరిగాయి. మొత్తం 43గంటల 12 నిమిషాల పాటు అసెంబ్లీ సమావేశాలు కొనసాగాయి. మొత్తం 27 బిల్లులకు ఏపీ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. అలాగే ముఖ్యంగా ద్రవ్య వినిమయ బిల్లుకు ఏపీ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఏపీ అసెంబ్లీలో రెండు కీలక తీర్మానాలు చేశారు. దళిత క్రిస్టియన్లను ఎస్సీల్లో చేర్చాలని తీర్మానించారు. అలాగే బోయ, వాల్మీకి లను ఎస్టీల్లో చేర్చాలని తీర్మానించారు.

## ఏపీలో ఆర్థిక విస్ఫోటం.. కాగ్ చెప్పింది..



అమరావతి: ఏపీ అసెంబ్లీ చివరి రోజున.. టీడీపీ సభ్యుల సస్పెన్షన్ తర్వాత కాగ్ నివేదిక సభలో పెట్టారని పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 1,18,393 నిధులను అసెంబ్లీ అకౌంట్లల్లో కూడా పెట్టలేదని కాగ్ చెప్పిందన్నారు. తప్పకుండా చెల్లించాల్సిన బకాయిలను పద్దుల్లో చూపలేదని, ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ రూ. 480 కోట్లను దారి మళ్లించిందని, పాత అప్పులను తీర్చడానికి కొత్త అప్పులు చేసిందని కాగ్ పేర్కొందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలు చేసిన అప్పులను అకౌంట్లల్లో చూపలేదని, ప్రభుత్వం చెల్లించాల్సిన అప్పులను ఖాతాల్లో చూపించకపోవడం నేరమని కాగ్ పేర్కొందన్నారు. అవి ఏ ఖాతాల్లోకి పోతున్నాయో క్లారిటీ లేదని, నిధులను దారి మళ్లిస్తున్నారని తాము గతంలో చెబితే విమర్శించారని.. ఇప్పుడు కాగ్ అదే విషయం చెప్పిందని.. ఏపీలో ఆర్థిక విస్ఫోటం.. ఇదే విషయం కాగ్ చెప్పిందని పయ్యావుల వ్యాఖ్యానించారు. ఎఫ్ఆర్బీఎంను ఉల్లంఘించిందని, ప్రభుత్వ సంస్థల రుణాలను కూడా చెల్లించాల్సి ఉంటే ప్రభుత్వ ఖాతాల్లో చూపాల్సిందేనని, ప్రభుత్వ గ్యారంటీలను.. అప్పులను దాచారని కాగ్ తన నివేదికలో పేర్కొందని పయ్యావుల కేశవ్ అన్నారు.



### దేశం కోసం గళమెత్తేందుకు పోరాడతా : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై లోక్‌సభ సెక్రటేరియేట్ అనర్హత వేటు వేయడంతో ఆయన లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. ప్రధాని మోదీని ఇంటిపేరుతో దూషించిన కేసులో సూరత్ కోర్టు రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష విధించిన క్రమంలో రాహుల్ గాంధీపై అనర్హత వేటు పడింది. తనపై అనర్హత వేటు వేసిన క్రమంలో వయనాడ్ ఎంపీ స్పందించారు.దేశం కోసం గొంతువిప్పేందుకు తాను పోరాడతానని, ఈ క్రమంలో ఎలాంటి మూల్యం చెల్లించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని రాహుల్ ట్వీట్ చేశారు. కాగా 2019 లోక్‌సభ ఎన్నికల ముందుకు కర్నాటకలో రాహుల్ మాట్లాడుతూ దొంగలందరికీ మోదీ ఇంటి పేర్లే ఎందుకు ఉంటాయని ప్రశ్నించడం దుమారం రేపింది. దీనిపై గుజరాత్ బీజేపీ ఎమ్మెల్యే పూర్ణేశ్ మోదీ సూరత్ న్యాయస్థానంలో పరువునష్టం దావా వేశారు.

## శాసనమండలిలో పెరిగిన వైసీపీ బలం..

### 9 నుంచి 45కి చేరిన సంఖ్య..




అమరావతి: ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుతో శాసనమండలిలో వైఎస్సార్ సీపీ బలం బాగా పెరిగింది. గత సార్వత్రిక ఎన్నికల సమయానికి కేవలం 9 మంది ఎమ్మెల్సీలను మాత్రమే కలిగి ఉన్న వైసీపీ బలం 45 కు చేరింది.. దీంతో పూర్తిస్థాయిలో కౌన్సిల్ లో పట్టు సాధించింది వైసీపీ.ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో అధికార వైసీపీ సభ్యుల సంఖ్య భారీగా పెరిగింది. 2019 లో అధికారంలోకి వచ్చే నాటికి వైసీపీకి కేవలం 9మంది సభ్యులు మాత్రమే ఉన్నారు. దీంతో శాసన సభ ఆమోదం పొందిన బిల్లులు మండలిలో పాస్ కావడానికి అనేక ఇబ్బందులు ఎదురయ్యేవి. ప్రతిపక్ష సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ప్రభుత్వం తీసుకొచ్చిన కొన్ని చట్టాలు కౌన్సిల్ ఆమోదం పొందలేకపోయాయి. దీంతో కొన్ని కీలక నిర్ణయాల్లో ప్రభుత్వం అడుగు ముందుకు వేయలేని పరిస్థితి వచ్చింది.తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక సీట్ల గెలుపుతో వైసీపీ సభ్యుల బలం బాగా పెరిగింది. తాజాగా మొత్తం 21 స్థానాలకు వివిధ కోటాలో ఎన్నికలు జరిగాయి. స్థానిక సంస్థల కోటాలో 9 స్థానాలు వైసీపీ గెలుచుకుంది. టీచర్ల కోటాలో 2 స్థానాలు గెలుచుకోగా.. ఎమ్మెల్యే కోటాలో 6 స్థానాలు వైసీపీ గెలుచుకుంది. దీంతో మొత్తం 17 మంది అభ్యర్థులు పెరిగారు. దీంతో మొత్తంగా మండలిలో వైసీపీ సభ్యుల సంఖ్య 45 కి చేరుకుంది. ఇక టీడీపీ కొత్తగా గెలుచుకున్న 4 స్థానాలతో ఆ పార్టీ బలం కేవలం 10కి పరిమితం కానుంది. పీడీఎఫ్ నుంచి మొత్తం ఐదుగురిలో ఇద్దరు స్థానం కోల్పోయారు. ఆగస్టులో గవర్నర్ కోటాలో మరో రెండు ఎమ్మెల్సీలు వైసీపీ ఖాతాలోకి చేరనున్నాయి.

## దేశంలో దొంగలు, దోపిడీదార్లకు స్వేచ్ఛ.. రాహుల్‌గాంధీకి మాత్రం శిక్ష: ఉద్ధవ్ థాకరే



ముంబై: కేంద్రంలోని నరేంద్రమోదీ సర్కారుపై మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఉద్ధవ్ వర్గం శివసేన అధినేత ఉద్ధవ్ థాకరే మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలు శిక్షపడటంపై ఆయన స్పందించారు. రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దయిందని, మన దేశంలో దొంగను దొంగ అనడం నేరంగా మారిందని ఉద్ధవ్ థాకరే వ్యాఖ్యానించారు.దేశంలో దొంగలు, దోపిడీదార్లు స్వేచ్ఛగా తిరుగుతున్నారని, రాహుల్‌గాంధీకి మాత్రం శిక్ష పడిందని ఆయన ఎద్దేవా చేశారు. ఇది ప్రజాస్వామ్యాన్ని నేరుగా కూనీ చేయడమేనని అన్నారు. దేశంలో అన్ని ప్రభుత్వ వ్యవస్థలు ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నాయని మండిపడ్డారు. నియంతృత్వానికి పొయ్యేకాలం వచ్చిందని, అందుకు ఇదే ఆరంభమని అన్నారు.



## సామినేని ఉదయభాను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిషనర్ మల్లేశ్వరరావు



విజయవాడ మార్చ్ 23 ప్రజా పాలన ప్రతినిధి:శుక్రవా రం విజయవాడలోని సామినేని ఉ దయభాను కార్యా లయం నందు జగ్గయ్యపేట నూతన కమిషనర్ గా ని యమితులైన చందవోలు మల్లేశ్వరరావు రాష్ట్ర ప్రభు త్వవిప్ సామినేని ఉదయభానుని మర్యాదపూ ర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువా తో సత్క రించారు.

## జగ్గంపేటలో ఘనంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: వెంట్రా ప్రగడ శ్రీరామచంద్రమూర్తి సత్యవతి దంపతులచే ఈరోజు జగ్గంపేట వెంట్రప్రగడ వారి వీధిలో వారి స్వగృహం వద్ద వారు, వారి కుమార్తెలు, కుటుంబసభ్యులతో నిర్వహించిన లిబుషిపంచమీ లక్షవర్తీ వ్రతోధ్యాపన మహొత్సవంలి లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,రెండు రోజులుగా మామిళ్లపల్లి కృష్ణ, అయ్యప్ప స్వాముల వార్ల పర్యవేక్షణలో పలువురు పురోహితులతో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు,హొమాలతో జగ్గంపేటలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది లక్ష పసుపు కొమ్ములతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు, ముత్తైదువులకు పశువు కొమ్ములు వాయనం ఇచ్చారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి రఘురామ్ దంపతులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## త్వరలోనే ఇఫ్కో నానో డి.ఏ.పి




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :నానో యూరియా తరువాత ఇఫ్కో నూతనంగా ప్రవేశపెట్టిన నానో డి.ఏ.పి త్వరలోనే అందుబాటులోకి రానున్నదని ఇఫ్కో కాకినాడ జిల్లా మేనేజర్ గుంటక శ్యామ్ ప్రసాద్ బాబు తెలిపారు. స్థానిక సీతానగరం మరియు కాత్రావులపల్లి గ్రామాలలో నిర్వహించిన క్షేత్ర ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా అయన మాట్లాడుతూ నానో యూరియా అన్ని పంటల పైన అద్భుతంగా పనిచేస్తుందని, రైతుల నుండి మంచి స్పందన లభిస్తుందని అయన తెలిపారు. ఇప్పుడు నానో డి.ఏ.పి ని ప్రవేశపెట్టిన ఇఫ్కో సంస్థ సాధారణ బస్తా ధర కన్నా తక్కువలో తీసుకొని రానున్నదని, దీని కారణంగా రైతుకు మరింత వ్యయ భారం తగ్గించుకోవచ్చునని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో స్థానిక సిబ్బంది దుర్గ ప్రసాద్, సత్యనారాయణ మరియు రైతులు పాల్గొన్నారు.

## దీక్ష కన్సల్టెన్సీస్ ప్రారంభించిన జేవియర్ గ్రూప్స్ అధినేత టిడిపి యువనేత జీనుమణి బాబు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 24: స్థానిక గోకవరం రోడ్డులోని రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద దీక్ష కన్సల్టెన్సీస్ ప్రారంభోత్సవం చేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త జేవియర్ గ్రూప్ అధినేత టిడిపి యువనేత జీనుమణి బాబు, ఈ సందర్భంగా దీక్ష కన్సల్టెన్సీస్ అధినేత మేడిశెట్టి లీలా ప్రసాద్ మాట్లాడుతూ మా దీక్ష కన్సల్టెన్సీలో ఇన్కమ్ టాక్స్ రిటర్న్స్, జీఎస్టీ రిజిస్ట్రేషన్ , టీడీఎస్ రిటర్న్స్, పాన్ కార్డ్ సర్వీస్స్, అకౌంటింగ్ సర్వీసెస్, ఫైనాన్షియల్ అడ్వైస్, ఆల్ ఆన్లైన్ సర్వీసెస్ లభించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల తెలుగు యువత అధ్యక్షులు వెలిశెట్టి శ్రీనివాసరావు, కాకినాడ జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి బోండా రాజేష్, బాలాజీ లాడ్జ్ బాలాజీ రెస్టారెంట్ అధినేత శీరపు బాలాజీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన రంజాన్ ఉపవాస దీక్షలు



గుడివాడ : శుక్రవారం పట్టణంలోని పలు మసీదులలో ముస్లింలు రంజాన్ పురస్కరించుకుని ఉపవాస దీక్షలను ప్రారంభించారు. పలు మసీదులలో ఉపవాస దీక్షలు ప్రారంభించిన ముస్లిం నాయకులు షేక్ మౌలాలి, అబ్దుల్ షకూర్, అబ్దుల్ జికరియా, అబ్దుల్ గఫ్ఫార్, మహమ్మద్ రషీద్, షేక్ రిజ్వాన్, అనేక మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# కులాంతర వివాహాలకు ప్రభుత్వం 10 లక్షలు ప్రకటించాలి

### సామాజిక పరిణామానికి దోహదం చేసే కులాంతర వివాహాలను ప్రభుత్వమే బాధ్యతగా ప్రోత్సహించాలి

### కుల నిర్మూలన ను ప్రచారం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

### రాబోయేది కుల నిర్మూలనా యుగం :డాక్టర్ కత్తి పద్మారావు



పొన్నూరు : 19-3-2023న సాయంత్రం గుంటూరు జిల్లా పొన్నూరు నుండి లుంబిని వనానికి ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి గురు ప్రసాద్ గారు, హోతా సుబ్రమణ్యం గారు, చంగల్వ బ్రహ్మం గారు -బీ.సీ. పశ్చిమగోదావరి జిల్లా నాయకులు, మరియు సిర్రా బ్రహ్మం గారు - ఎమ్మార్పీఎస్ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు హాజరై ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ వ్యవస్థాపకులు, అభినవ అంబేద్కర్, మహాకవి డాక్టర్ కత్తి పద్మారావు గారిని కలిశారు. రాష్ట్రంలో జరుగుతున్న సామాజిక పరిణామాలు గురించి చర్చించారు. ముఖ్యంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క ఆలోచనలు సమాజాన్ని అంతర్గతంగా ప్రభావితం చేస్తున్నాయని స్కూళ్లు, కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో కుల నిర్మూలన భావాలు విస్తృతంగా వెళు తున్నాయని పశ్చిమగోదావరి నుంచి వచ్చిన చింతపల్లి గురు ప్రసాద్ గారి టీం పద్మారావు గారికి విన్నవించారు. అయితే తల్లిదండ్రులు ఒప్పుకోవటం లేదని దీనికి పరిష్కారం ఎలా అని చర్చించారు. అభినవ అంబేద్కర్, మహాకవి డాక్టర్ కత్తి పద్మారావు గారు ఈ విషయాలపై విశ్లేషణ చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ అనేక జాతుల, వర్గాల, కులాల సమ్మిశ్రిత సామాజిక రూపంలో ఉందని చెప్పారు. భారతీయులంతా సంకరులే అని తెలిపారు. అప్పుడుఆ విషయం మీద సమాజానికి అంతగా అవగాహన లేదు. పెళ్లంటే కులం పెళ్లే అనుకున్నారు. ఇప్పుడు పెళ్లి కులాన్ని దాటిపోయింది. ముఖ్యంగా ప్రేమ వివాహాల్లో గుణం, ప్రతిభ, రూపం, రక్షణ అన్ని చూసుకుంటున్నారు. వధువు వరుణ్ణి ఎన్నుకుంటుంది. వరుడు వధువుని ఎన్నుకుంటున్నాడు. ఇది తల్లిదండ్రులకు నచ్చడం లేదు.తల్లిదండ్రులు ఇంకా కులం భావంలోనే ఉన్నారు. ఈ కుల నిర్మూలనను ప్రచారం చేయవలసిన బాధ్యత ఎక్కువ ప్రభుత్వానిదే. ఒక సామాజిక మార్పు వచ్చినప్పుడు దాన్ని ప్రభుత్వం ఆహ్వానించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే అది రాజ్యాంగబద్ధమైన మార్పు. ఈ విషయంలో తమిళనాడు ప్రభుత్వం ముఖ్యమంత్రి స్టాలిన్ ఈ పని బాగా చేయగలుగుతున్నారు. కులాంతర వివాహాలకు 10 లక్షలు ఇస్తున్నారు. ఇల్లు కట్టిచ్చి ఇస్తున్నారు, ఉద్యోగాలు ఇస్తున్నారు. వధూవరులకు రక్షణ కల్పిస్తున్నారు. కులాంతర వివాహాల్ని ఒక ఉద్యమంగా ప్రోత్సహిస్తున్నారు. ఇక్కడ మన ఆంధ్రదేశంలో కులాంతర వివాహితులకు రక్షణ లేదు. పైగా వారికి లక్ష రూపాయలు ప్రకటించారు. అవి సరిగా ఇవ్వడం లేదు. కానీ తప్పకుండా ప్రభుత్వం ఈ విషయంపై ఎక్కువ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం, కులాంతర వివాహాలను ప్రోత్సహించాల్సిన అవసరం, వారికి ఇవ్వవలసిన రక్షణ, ఉద్యోగ భద్రత, నివాసయోగ్యత, ప్రోత్సాహక నిధి పెంచవలసిన అవసరం ఉంది. రాబోయేది కుల నిర్మూలనా యుగం. ఇక కులం పెళ్లిళ్లు తగ్గిపోతాయి. దీనివల్ల మంచి పిల్లలు పుడుతారు. వరకట్నాలు ఉండవు. వధూవరులు ఇద్దరు పని చేసుకోగలుగుతారు. స్వీయ ప్రతిపత్తి ఏర్పడుతుంది. బాల్యవివాహాలు, మేనరికాలు, కుల వివాహాలు బాగా తగ్గుతాయి. మేనరికల వల్ల కూడా వికలాంగ సమాజం పెరుగుతుంది. కాబట్టి ముందు ఈ మేనరిక వివాహాల్ని, బాల్యవివాహాల్ని రద్దు చేయాల్సిన అవసరం ఉంది. ప్రతి సచివాలయానికి ఈ విషయాల పట్ల అవగాహన కలిగించి నిబంధనల్ని కఠిన తరం చేయాల్సి ఉంది. సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత కూడా ఉంది. ప్రేమ వివాహాలు కూడా 18 ఏళ్లు దాటిన తర్వాతే చేసుకోవాలని అవగాహనను యువతి, యువకులలో ఏర్పరచాలి. అప్పుడే వారి చదువులకు ఆటంకం కలగకుండా ఉంటుంది. ఈ అవగాహనతో యువతీ, యువకుల్లో మార్పు రావాలి. చింతపల్లి గురు ప్రసాద్ కొన్ని వందల కులాంతర వివాహాలు దళిత మహాసభ, హేతువాద ఉద్యమాల ద్వారా చేశారు. ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ, దళిత ఉద్యమంలో నా తోడుగా పనిచేసిన ఉ ద్యమకారుడు చింతపల్లి గురు ప్రసాద్. చుండూరు ఉద్యమంలో డాక్యుమెంటరీలు, వీడియోలు ఆయనే తీశారు. ఆయన కుమార్తెకు కూడా కులాంతర వివాహమే చేశారు. త్వరలో ఈ కులాంతర వివాహాల మీద ఒక సెమినార్ పెట్టాలని సామాజిక పరిణామానికి దోహదం చేసే చర్చ జరిగింది. ఈ సందర్భంగా వచ్చిన కమిటీ సభ్యులకు మహాకవి కత్తి పద్మారావు గారు రచించిన పుస్తకాలను చింతంపల్లి గురు ప్రసాద్ గారు వారికి అందజేశారు.

## ఆర్టిఐ పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోండి: ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘ నాయ కులు పెసరమెల్లి.శేఖరబాబు



నందిగామ మార్చ్ 24 ప్రజా పాలన ప్రతినిధి:2005వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అధికారుల కు మధ్య వ్యవస్థల పనితీరుపై మరింత అవగాహన పారదర్శకత కావాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఆ ర్టిఐ చట్టాన్ని ప్రజల ముందుకు తీసుకు వచ్చింది. అ న్ని ప్రభుత్వ వ్యవస్థల్లో జరిగే పనితీరును ప్రజలు కూ డా నిశితంగా పరిశీలించి భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని రూపకల్పన చేసింది కానీ కొం తమంది దీన్ని వారికి అనుకూలంగా మార్చుకొని వ్య క్తిగతమైన ప్రయోజనాలకు తెరలేపారు అనడానికి ఎ లాంటి సందేహం లేదు కొంతమంది వ్యక్తులు గ్రూపు లుగా ఏర్పడి ఆర్టిఐ చట్టాన్ని ప్రయోగించి ప్రభుత్వ అ ధికారులపై ఒత్తిడి తీసుకు వచ్చి ఆర్టిఐని ప్రయోగించి బెదిరింపులకు గురి చేస్తున్నారని అధికారులు వాపో తున్నారు ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్ర భుత్వ అధికారులను రక్షించాలని వ్యవస్థను భ్రష్టుప ట్టిం చకుండా సన్మార్గంలో నడవడానికి ఆర్ టి ఐ ఉప యోగించాలని వ్యక్తిగత అవసరాల కోసం ఆర్టిఐని ప్ర యోగిస్తున్న వ్యక్తులపై చర్యలకు ఉపక్రమించాలని ప లువురు ఉద్యోగ సంఘ నాయకులు కోరుతున్నారు కొంతమంది ఏ విధమైన టువంటి ఆదాయం లేని వా రు ఈ ఆర్టిఏ చట్టాన్ని ఆ సరాగా చేసుకుని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులపై నాడు నేడు అనే పే రుతో ఈ చట్టాన్ని ప్రయోగించి వసూళ్లకు పాల్పడు తున్నారని ఉద్యోగసంఘ నాయకులు ఆరోపిస్తున్నా రు వాస్తవంగా సమాచారాన్ని కోరే హక్కు ప్రతి ఒక్కరి కి ఉందని ఆ సమాచారం కావాల్సినటువంటి వారు సంబంధిత సంస్థకు రుసుము చెల్లించి సమాచారాన్ని సేకరించాలి కానీ ఈ సమాచారాన్ని కోరే ప్రతి వ్యక్తి సమాచారం ఇచ్చే వ్యక్తుల దగ్గర నుండి డబ్బులు కో సం బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆర్టిఐ ఐడి కా ర్డులు చూపిస్తూ బెదిరిస్తున్నారని ప్రభుత్వ అధికారు లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి వారిపై కఠిన చర్యలు సంబంధిత అధికారులు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘ నాయకులు పెసరమల్లి శేఖర్ బా బు డిమాండ్ చేశారు.

## గ్రామోదయం కార్యక్రమంలో పాల్గొన్న పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్





కారంపూడి...మార్చ్24...ప్రజాపాలన... ప్రతినిధి :గ్రామోదయం కార్యక్రమం సమస్యల పరిష్కారానికి ఒక మార్గం అని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం గ్రామోదయం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన కారంపూడిలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పర్యటించారు. ముందుగా కారంపూడిలోని తండాలో అయన పర్యటించి తండా వాసులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటర్ ట్యాంక్ వద్ద లీకేజీతో నీరు వృధా అవుతుందని తండా వాసులు జాయింట్ కలెక్టర్ కు తెలపగా సమస్య పరిష్కరానికి కృషి చేయాలని పంచాయతీ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. అలగే కొన్నిచోట్ల విధి దీపాలు సక్రమంగా పనిచేయటం లేదని ఆ ప్రాంతవాసులు జాయింట్ కలెక్టర్ దృష్టికి తేవటంతో విద్యుత్ శాఖ అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. అనంతరం అంగనవాడి పర్యవేక్షకులతో జాయింట్ కలెక్టర్ సమావేశమై అంగన్వాడీ సెంటర్ ద్వారా చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించి ముఖ్యంగా గర్భిణీల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని అయన ఆదేశించారు. అనంతరం ఆదినారాయణ కాలనీలోని తడి చెత్త పొడి చెత్త కేంద్రాన్ని అయన సందర్శించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించి ఏర్పాట్లు చాలా చక్కగా ఉన్నాయని పంచాయతీ అధికారులను సర్పంచ్ ని అయన అభినందించారు. అక్కడే ఉ న్న పారిశుధ్య కార్మికులతో జేసి మాట్లాడుతూ పారిశుధ్య పరిరక్షణ కార్యక్రమనికి గ్రామాలలో పారిశుధ్య కార్మికుల కృషి ఎంతగానో ఉంటుందని అయన అన్నారు. కార్మికులతో మీకు జీతాలు సక్రమంగా వస్తున్నాయా అని అడిగి తెలుసుకొని ప్రతినెల సక్రమంగా వస్తున్నాయని పంచాయతీ కార్మికులు జే. సి ద్రుష్టికి తెచ్చారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో కలిసి అల్పాహార కార్యక్రమన్ని అయన చేపట్టారు. అనంతరం ఇటీవల సమస్యగా ఉన్న డొంక పోరంబకు భూమిని జాయింట్ కలెక్టర్ సందర్శించి ఇక్కడ డొంక పోరంబకు భూమి ఎటువంటి కబ్జాకు గురికలేదని భవిష్యత్తులో కూడా డొంక పోరంబకు భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేక చొరవ చూపాలని తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ ను జె. సి ఆదేశించారు. అనంతరం గిరిజన ఆశ్రమ నూతన భవనం నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని అయన పరిశీలించారు. మండల స్థాయి అధికారులతో కలిసి అయన పర్యటన ఎంతో ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్. షఫీ, పల్నాడు జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్. అక్బర్ జానీ భాషా, కారంపూడి సర్పంచ్ రామావత్. ప్రమీలభాయి తేజానాయక్, కొమ్ము. చంద్రశేఖర్, తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీడిఓ శ్రీనివాసరెడ్డి, పంచాయతీ విస్తరణ అధికారి సత్యప్రసాద్, పిహెచ్ సి వైద్యం అధికారి బత్తుల. దుర్గరావు, పంచాయతీ కార్యదర్శి కాసిన్య నాయక్, ఆర్. డబ్ల్యూ.ఎస్ ఏఈ వెంకటేష్, పి.ఆర్ ఏఈ శ్రీనివాసరెడ్డి, ఏపిఓ కొండలు, ఏపిఎం ఆశీర్వాదం, విద్యుత్ శాఖ ఏఈ కోటేశ్వరరావు, పలు శాఖల అధికారులు, పలువురు విఆర్ఓ లు అంగనవాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ జూనియర్ కళాశాలలో బోధనా సిబ్బంది నియామక ప్రక్రియ వెంటనే చేపట్టాలి



గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: కృష్ణ గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీమతి కల్పలత రెడ్డి గారికి విజ్ఞప్తి చేసిన డెమోక్రాటిక్ పిఆర్టియు నాయకుల బృందం రాయలసీమ పర్యటనను విజయవంతంగా ముగించుకుని విజయవాడ చేరుకుని శాసనసభ సమావేశాలకు బయలుదేరుతున్న ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి గారిని కలిసి ఆత్మీయ అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్సీ కల్ప లతా రెడ్డి గారు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి జిల్లా పరిషత్ జూనియర్ కళాశాలలో బోధనా సిబ్బంది నియామక ప్రక్రియ పూర్తి చేయడానికి ఉన్నతాధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. 2012 డీఎస్సీలో నష్టపోయిన ఉపాధ్యాయులు గౌరవ ఎమ్మెల్సీ గారిని కలిసి న్యాయం చేయాలని కోరారు ఈ విషయంలో ప్రభుత్వ పెద్దల తో మాట్లాడి న్యాయం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డెమోక్రాటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను డెమోక్రాటిక్ పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు (విజయనగరం జిల్లా) పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిని ప్రారంభ దశలోనే నివారించవచ్చు: డాక్టర్ హాసీనా



రావులపాలెం మార్చి 24 ప్రజాపాలన ప్రతినిధి :ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం ఊబలంక ఆరోగ్య కేంద్ర పరిధిలోగల అన్ని గ్రామాలలో ర్యాలీలు అవగాహన సదస్సులు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హసీనా మాట్లాడుతూ క్షయ వ్యాధి (టీ.బి) ఒక అంటు వ్యాధి. వ్యాధిగ్రస్తులు దగ్గినప్పుడు తుమ్మినప్పుడు సూక్ష్మ క్రిములు గాలిలో కలిసి వ్యాధి ఆరోగ్య వంతులకు వ్యాపింప చేస్తాయి. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు హె.చ్.ఐ.వి ఉన్నవారు మధుమేహ వ్యాధిగ్రస్తులకు తొందరగా సంక్రమించే అవకాశం ఉన్నదని ఆమె తెలియజేశారు. డాక్టర్. శ్రీకాంత్ మాట్లాడుతూ..రెండు వారాలకు మించి దగ్గు , రాత్రులు జ్వరం రావడం చాతినొప్పి, మొదలగు లక్షణాలు ఉన్నట్లయితే ఆరోగ్య సిబ్బంది ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తెలియజేసి తగిన పరీక్షలు చేయించుకోవలెను. ఖరీదైన మందులు ఉచితంగా ఇచ్చి వ్యాధిని మొదటి దశలోనే నివారించ వచ్చునని ఆయన తెలియజేశారు. అనంతరం ర్యాలీ అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కాంతమ్మ ఆరోగ్య విస్తరణ అధికారులు ఎం.ఎస్.ఎస్. సాయిరాం పిడిడి బిషప్, పి.హె.చ్. ఎన్. పి అనురాధ, సూపర్వైజర్స్ శామ్యూల్ రాజ్ ,మణికుమారి కె.ఎస్.ఆర్కె. రెడ్డి, ఫార్మాసిస్ట్ కృష్ణ కళ, ఎల్.టి.జి.వి సత్యనారాయణ, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిన వైఎస్ఆర్సీపీ నేతలు





మంగళగిరి, ప్రజాపాలన, ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీల సంఖ్య పెరిగిన సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ఆర్కే కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి రాష్ట్రంలో ప్రజా సంక్షేమం విరాజిల్లుతుందని , దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ సాధించలేని విధంగా పార్లమెంట్, శాసనసభ, శాసనమండలిలొ పూర్తిస్థాయి ఆదిక్యం సంపాదించుకున్న ఏకైక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని అభివర్ణించారు. నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్న చందాన అక్రమంగా ఒక్క ఎమ్మెల్సీ స్థానం పొందిన తెలుగుదేశం సంబరాలు చేసుకోవడం సిగ్గు సిగ్గుగా ఆయన పేర్కొన్నారు. మండలిలో గతంలో మీక్కున్న సంఖ్య ఇప్పుడు మీ సంఖ్య పోల్చుకుని అప్పుడు సంబరాలు చేసుకుంటే బాగుండేది అని ఆయన సూచించారు. రామన్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించడంలో ఎటువంటి డోకా లేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు మహమ్మద్ ఇక్బాల్ , నాగిరెడ్డి మాస్టారు, రంగిశెట్టి పెద్దబ్బాయి , రాజ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వేటపాలెం సిహెచ్ఓ శిరోరాణికి అత్యుత్తమ అవార్డు

**అభినందించిన ఆయా రంగాల ప్రముఖులు, అధికారులు**



చీరాల, మార్చి 24, ప్రజా పాలన : చీరాల నియోజకవర్గ పరిధిలోని వేటపాలెం 2 ఎం ఎల్ హెచ్ పి / సి హెచ్ ఓ. శిరోరాణి, టిబి నివారణకు అందించిన సేవలు ప్రశంసనీయమని, అభినందించారు. వరల్డ్ టీబీ డే 2023 ని పురస్కరించుకుని, శిరోరాణి అందించిన సేవలకు గాను, వేటపాలెం 2 బెస్ట్ హెచ్ డబ్ల్యూసీగా ప్రశంస పత్రాన్ని జిల్లా అధికారులు అందించారు. డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎస్ విజయమ్మ, డి ఎల్ ఓ డాక్టర్ సి.వి రమాదేవి తదితర అధికారులు శిరోరాణిని అభినందించి, అత్యుత్తమసేవా అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. వరల్డ్ టీబీ డే 2023 సందర్భం గా ఏర్పాటుచేసిన, నేషనల్ ట్యూబర్ క్యులోసిస్ ఎలిమినేష న్ ప్రోగ్రాం(ఎన్.ఇ.టి.పి. )లో, అత్యుత్తమ సేవా అవార్డు, ప్రశంస పత్రాన్ని శిరోరాణి అందుకున్నారు. చీరాల నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఆయా రంగాల ప్రముఖులు, అధికారులు, అత్యుత్తమసేవా అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్న శిరోరాణికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి



కారంపూడి..మార్చ్24..ప్రజాపాలన... ప్రతినిధి...పట్టణానికి చెందిన బొమ్మిన బ్రహ్మోనందరావు (62) కొట్టం (పశువులదొడ్డి )లో ఉన్న ఇనపగొర్రుని తీసుకెళ్లేందుకు వచ్చాడు ఆ ఇంటికి దాదాపు 8 అడుగులు ఎత్తున 11 కెవి లైన్ విద్యుత్ వైర్లు ఉండడంతో ఇనుపగోర్రు దానికి తగలడంతో షాక్ కి గురై ఘటనా స్థలంలోనే మృతి చెందాడు ఇతనికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నట్లుగా తెలుస్తుంది 11 కెవి విద్యుత్తు లైన్ ఇంటి మీద ఎత్తు తక్కువగా ఉండటం వల్లనే కేవలం విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని బాధిత కుటుంబీకులు తెలిపారు. ఈ సంఘటనపై విద్యుత్ ఏఈ మాట్లాడుతూ ఆ విద్యుత్తు లైన్లో ఎప్పటియో పాతవి అని సదరు ఆ రైతు తన ఇంటిని ఆరు నుంచి ఏడు అడుగుల వరకు ఫౌండేషన్ ఎత్తు లేపడం వల్లే విద్యుత్తు లైన్ కిందకు వచ్చాయని దీనికి మరొక మార్గంలో విద్యుత్ స్తంభాలు మార్పిడికి ప్రయత్నం చేస్తూనే ఉన్నామని కానీ ఈ లైన్ అటు కలపటానికి ఆయా కాలనీ ప్రజలు నిరాకరించడం వల్లనే జాప్యం జరిగిందని కేవలం వారు ఇంటిని ఫౌండేషన్ ఎత్తుగా లేపడం వాళ్ళని విద్యుత్తు లైన్ కిందకి వచ్చాయని ఆయన తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తుంది . ఉదయాన్నే పొలానికి వెళ్తానని ఇంట్లో చెప్పి బయటకు వచ్చిన రైతు విద్యుత్ షాక్ కి గురై మరణించడంతో ఆ రైతు కుటుంబాలలో విషాదఛాయలు అలముకున్నాయి ఈ సంఘటన తో ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయామంటూ భార్య పిల్లలు రోధిస్తున్నారు

# సాగునీటి ప్రాజెక్టుల పురోగతి - వెలిగొండ ప్రాజెక్టు పై సదస్సు




ఒంగోలు, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్లోని సాగునీటి పారుదల ప్రాజెక్టుల పురోగతి – పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుపై ఈనెల 29న బుధవారం ఉదయం 10 గంటలకు ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్ లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అధ్యయన వేదిక ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. ఈ నెల 24వ తేదీన శుక్రవారం ఒంగోలులోని సిపిఐ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వెలిగొండ ప్రాజెక్టు 2023 సెప్టెంబర్ లో పూర్తవుతుందని పేర్కొని 2023– 24 రాష్ట్ర బడ్జెట్లో కేవలం 100 కోట్లు మాత్రమే కేటాయించడం దుర్మార్గమన్నారు. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలలో 4.5 లక్షల ఎకరాలకు సాగునీరు, ఫ్లోరైడ్ బాధితులుగా ఉన్న 15 లక్షల మందికి త్రాగునీరు అందించే వెలుగొండ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం నత్తలతో పోటీ పడుతుందన్నారు. 90 శాతం పూర్తయిన వెలుగొండ ప్రాజెక్టు గత నాలుగు సంవత్సరాలుగా ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారన్నారు. 1952 నుండి 2019 వరకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో 10% నుండి 15% వరకు నీటిపారుదల ప్రాజెక్టులకు కేటాయించి సంపూర్ణంగా వ్యయం చేస్తుంటే నేటి ప్రభుత్వం 5% మాత్రమే కేటాయిస్తూ మూడు శాతం వ్యయ్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం కోసం వెయ్యి కోట్లు అవసరం అవుతుందని, పంట కాలువల వ్యవస్థ నిర్మించలేదని, డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్ చేయలేదని తెలిపారు. 45 టీఎంసీల నీటి సామర్థ్యం తో ప్రాజెక్టు పూర్తి చేస్తే గ్రావిటీ ద్వారా నీరు రైతులకు అందుతుందన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి నిర్వాసితునికి నష్టపరిహారం చెల్లించాలన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45.7 మీటర్లు నుండి 41.15 మీటర్లు తగ్గిస్తే పోలవరం ప్రాజెక్టు నుండి కుడి, ఎడమ కాలువలకు గ్రావిటీ ద్వారా నీరు ప్రవహించదని పేర్కొన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా రూపాంతరం చెందుతున్నారు. 90 శాతం పూర్తయిన ఉత్తరాంధ్ర, రాయలసీమకు చెందిన ఏ ఒక్క ప్రాజెక్టును కూడా నేటి ప్రభుత్వం పూర్తి చేయలేదన్నారు. నిర్వహణ వ్యయాలకు డబ్బులు సమకూర్చనందున అన్నమయ్య ప్రాజెక్టు, పులిచింతల ప్రాజెక్టు లు దెబ్బతిన్నాయన్నారు. ఈ నెల 29న నీటిపారుదల ప్రాజెక్టుల పురోగతి– వెలిగొండ ప్రాజెక్టుపై జరగబోవు సదస్సులో ప్రధాన వక్తలుగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా చైర్మన్ డా"యన్ తులసీ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ తో పాటు శాసనమండలి సభ్యులు కేఎస్ లక్ష్మణరావు, కంచర్ల శ్రీకాంత్, వివిధ రాజకీయ పార్టీల నేతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాల నేతలు పాల్గొంటారు. వెలిగొండ ప్రాజెక్టు అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ సదస్సు కు హాజరై జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. సిపిఐ(యం)పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ ప్రసంగిస్తూ వెలిగొండ ప్రాజెక్టుల నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ నెల 29 న ఒంగోలు లో జరగబోవు వెలిగొండ ప్రాజెక్ట్ సదస్సు ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు సిటిజెన్ అసోసియేషన్ అధ్యక్షులు కొల్లా మధు, సిపిఐ జిల్లా నేత యన్. ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, లోకసత్తా జిల్లా ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీ అహ్మద్, సుపరిపాలన వేదిక అధ్యక్షులు మాగులూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## టీబీ మహమ్మారిని తరిమి కొడదాం!

**మైలవరంలో వరల్డ్ టీబి డే సందర్భంగా అవగాహన సదస్సు**




జి.కొండూరు:మార్చి 24:(ప్రజా పాలన ప్రతి నిధి):మైలవరంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు శుక్రవారం సూపర్ డెంట్ డాక్టర్ రామారావు, టీబి హెల్త్ సూపర్ వైజర్ యల్.తులసిరామ్ అలాగే వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో "ప్రపంచ వరల్డ్ టీబి డే"అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్.రామారావు మాట్లాడుతూ, రెండు వారాలకు మించి ఎడతెరపి లేని దగ్గు. సాయంత్రం పూట జ్వరం రావడం, ఆకలి తగ్గటం, ఛాతీ నొప్పి, బరువు తగ్గటం, తెమడలో రక్తం పడడం వంటివి జరిగితే అది టీబీ లక్షణంగా గుర్తించవచ్చున్నారు. ఈ సందర్భంగానే టీబి హెల్త్ సూపర్ వైజర్ యల్.తులసిరామ్ మాట్లాడుతూ, టీబీ సూక్ష్మక్రిముల ద్వారా సంక్రమిస్తుందని, టీబీ వ్యాధిగ్రస్తులు దగ్గినప్పుడు గాని, తుమ్మినప్పుడు గాని టీబీ క్రిములు గాలిలోకి సన్నని తుంపర్లుగా వెళ్తాయన్నారు. ఈ తుంపర్లు ఆరోగ్యవంతులు పీల్చినప్పుడు వారికి టీబీ వ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. ఎయిడ్స్ సోకిన వారికి టీబీ వచ్చే అవకాశం ఎక్కువ అన్నారు. అలాగే ఉదయం, సాయంత్రం రెండుసార్లు తెమడ పరీక్షలు చేయించుకోవాలని ఒకవేళ రెండుసార్లు పరీక్షలు నెగెటివ్ అయితే రోగి ఎక్స్రే తీయించుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రత్యక్ష పర్యవేక్షణ స్వల్పకాలిక చికిత్స(డాట్స్) ద్వారా క్రమం తప్పకుండా మందులు వాడితే టీబీ వ్యాధి నుంచి విముక్తి పొందవచ్చుని, ఈ మందులు, చికిత్స సౌకర్యా లు అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా పొందవచ్చున్నారు. కొత్తగా గుర్తించిన రోగుల చికిత్స కాలం 6 నుంచి 7 మాసాలు ఉంటుందన్నారు. సరిగా మందులు వాడకపోతే వ్యాధి ముదిరినవారికి, ఒకసారి నయమై మళ్లీ వ్యాధి సోకిన వారికి 8 నుంచి 9 నెలలు చికిత్స పొందాల్సి ఉంటుందన్నారు. ఇలా వాడటం ద్వారా టీబి వ్యాధి ని నయం చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తక్షణమే స్పందించిన బాపట్ల టౌన్ సీఐ. పి. కృష్ణయ్య




బాపట్ల జిల్లా ప్రజా పాలన మార్చి 24: బాపట్ల పట్టణంలోని గడియార స్తంభం సెంటర్ ప్రధాన కూడలిలో రథం బజార్ రోడ్ వైపు దినసరి కూలీలు పెద్ద సంఖ్యలో ఉదయం 6 గం నుండి 9 గం వరకు నిలిచి ఉంటారు. ఎన్నో సంవత్సరాల నుండి ఇదిజరుగుతున్నది. అయితే వీరంతా రోడ్డుకు అడ్డంగా నిలుచుని ఉండటం వలన ప్రజల రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. అంతే కాకుండా రథం బజార్ కు ఇదే ప్రధాన రహదారి కావడంతో అటు రైల్వే స్టేషన్ కి వెళ్లేవారు, ఉదయకాలం భావదేవుని దర్శించుకునేవారు గుమిగూడి నిలుచునే వీరి మధ్య నుండి వెళ్ళడానికి ఇబ్బంది పడుతున్నారు. బాపట్ల జిల్లాగా ఏర్పడి అభివృద్ధి చెందుతున్న వేళ ఈ సమస్యకు పరిష్కారం లేదా అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. పట్టణ సిఐ తక్షణ స్పందనఈ విషయమై పట్టణ సీఐ పి కృష్ణయ్యను వివరణ కోరగా. ఈ సమస్య తమ దృష్టికి వచ్చిందని, తక్షణమే ట్రాఫిక్ ఎస్ ఐ ను పిలిచి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఉదయం వేళ ఆ రోడ్డు పక్కన ప్రత్యేకంగా బారికేడ్లను ఏర్పాటు చేసి, ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ ను ఉదయం 6 గంటల నుంచి 9 గం. వరకు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మరియు దినసరి కార్మికులతో ప్రేమగా మాట్లాడాలని, జీవన భృతి కోసం వచ్చే వారి పట్ల కాఠిన్యం చూపకుండా వారి వలన ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలని పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ కు పలు సూచనలు చేశారు.



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయవేదిక పాంప్లెట్ ఆవిష్కరించిన కాకినాడ ఎస్పీ రవీంద్ర బాబు ఈ కార్యక్రమంలో వివాహ పరిచయ వేదిక కన్వీనర్ నాదెండ్ల రాఘవ , పిల్లుట్ల సుధాకర్, ప్రకాశం జిల్లా నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి పథకమూరి మధుబాబు , జిల్లా ట్రెజరర్ పాతపాటి మధుబాబు కాకినాడ నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పిఎన్. ప్రకాష్ రావు నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకినాడ సత్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు**



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శనివారం 25, మార్చి 2023

# రాజకీయ ఎత్తుగడగా దేశభక్తి!

'విదేశీ' దుమారం మళ్లీ చెలరేగుతోంది. ప్రస్తుత 'విదేశీ నేల' మండిపాటుకు చాలా కాలం క్రితమే 'విదేశీ హస్తం' సర్వ వ్యాపకంగా ఉండేది. అత్యవసర పరిస్థితి ఉచ్ఛ స్థితికి చేరిన 1976లో కోల్‌కతాలో ఒక బహిరంగ సభలో ఇందిరాగాంధీ మాట్లాడుతూ భారత దేశ వ్యవహారాలలో జోక్యం చేసుకోవద్దని తన విదేశీ విమర్శకులను హెచ్చరించారు. 'వారు మనలను వ్యతిరేకించడానికి, అణచివేయడానికి ఎంత ఎక్కువగా ప్రయత్నిస్తారో అంతే ఎక్కువగా మనం సమైక్యమవుతాం, శక్తిమంతులమవుతామని భారత ప్రధానమంత్రిగా నేను నిశ్చితంగా చెప్పగలను. భారత్‌పై విమర్శలు సోషలిస్ట్ ఇంటర్నేషనల్ లేదా మరేదైనా ఇతర సంస్థ నుంచి వచ్చినా మనం లక్ష్య పెట్టవలసిన అవసరం లేదు' అని ఇందిర ఆ సభలో అన్నారు. కాల మహిమ ఏమిటంటే ఎమర్జెన్సీలో ఇందిరను వ్యతిరేకించినవారే ఇప్పుడు అధికారంలో ఉన్నారు. కాల వైపరీత్యం ఏమిటంటే ప్రస్తుత పాలకులు తమ రాజకీయ ప్రయోజనాలకు ఇందిర పద్ధతులు కొన్నిటిని అనుసరిస్తున్నారు. ఈ క్రమంలోనే 'విదేశీ నేల' అనే రాజకీయ అస్త్రం రంగంపైకి దూసుకొచ్చింది. ఈ సరికొత్త అస్త్రం లక్ష్యం ఇందిర మనుమడు, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ! జార్జి ఫెర్నాండెజ్, సుబ్రమణియం స్వామి మొదలైన తన విమర్శకులను భారత్ వ్యతిరేక 'విదేశీ ప్రభుత్వాలు' ప్రోత్సహిస్తున్నాయని ఇందిర విమర్శించేవారు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం తన వ్యతిరేకులు, ప్రత్యర్థులను ఎదుర్కొనేందుకు సుపరిచిత 'విదేశీ' ఆధారిత ఆరోపణలను ఆశ్రయిస్తోంది. అయితే 2023లో భారతదేశం 1970 దశకం నాటి భారత్ కానే కాదు. ఎమర్జెన్సీ కాలం నాటికి స్వతంత్ర భారతదేశానికి మూడు పదుల సంవత్సరాల మనుగడ ఉన్నది. అయినా వలస పాలన దుఃఖాల నుంచి ఇంకా పూర్తిగా తేరుకోలేదు. ప్రచ్ఛన్న యుద్ధం ముమ్మరంగా ఉన్న కాలమది. పరాధీనగా ఉన్న భారత్ అగ్రరాజ్యాల ప్రభావానికి తలొగ్గకుండా స్వతంత్రంగా ఉండేందుకు సతమతమవుతున్నది. ఆర్థిక వ్యవస్థ 3 శాతం వృద్ధిరేటుతో నత్తనడక నడుస్తోంది. దేశ జనాభాలో 50 శాతం మంది దారిద్ర్య రేఖకు దిగువున నివశిస్తున్నారు. గ్రామీణ భారతం పేదరికంలో మగ్గుతోంది. అక్షరాస్యత తక్కువ. భారత్ నిజంగా ఒక 'మూడవ ప్రపంచ' దేశం. నాటి దేశ నాయకత్వం మహాశక్తిమంతమైనదే. అయితే అభద్రతా భావం దాన్ని వెంటాడుతుండేది. తత్కారణంగా తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు 'విదేశీ హస్తం' పైకి కారణాలను నెట్టివేస్తుండేది! మరి 2023 సంవత్సర 'నవ' భారత్‌కు అటువంటి సమస్యలేవీ లేవు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ, ఆహార ధాన్యాల ఉత్పత్తిలో సంపూర్ణ స్వావలంబన, కరోనా లాంటి మహమ్మారులను సమర్థంగా ఎదుర్కోవడంలో ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా పేరుకెక్కిన దేశం. అత్యాధునిక మౌలిక సదుపాయాలు, అద్భుత ప్రజ్ఞావంతులు అయిన ఇంజనీర్లు, ఇతర సాంకేతిక నిపుణులతో 'నవ' భారత్ పురోగమిస్తోంది. అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠ శిఖర సమంగా ఉన్నది. ప్రతిష్ఠాత్మక జీ%--%20 కూటమి అధ్యక్ష పదవి సమకూరడమే అందుకొక తార్కాణం. మరి ఇటువంటి పరిస్థితుల్లో, అందునా పార్లమెంటులో పూర్తి మెజారిటీ ఉన్న ప్రభుత్వం, వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలలో వరుసగా మూడోసారి విజయం సాధించగలనన్న ఆత్మవిశ్వాసంతో ఉన్న ప్రభుత్వం ప్రతిపక్షాల విమర్శలకు ఎందుకు భయపడుతోంది? కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ 'విదేశీ నేల'పై భారత ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించినందుకు క్షమాపణ చెప్పి తీరాలని అధికార పక్షం ఎంపీలు డిమాండ్ చేస్తున్నారు. వారి డిమాండ్ వెనుక ఏదో నిగూఢ లక్ష్యం ఉన్నట్టుగా కనిపిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ శీఘ్రగతిన 'విశ్వ గురు'గా ప్రభవిస్తోందని పాలకపక్షం పదే పదే గొప్పలు చెప్పుకుంటోంది. మరి భారత్‌కు విశ్వ గురు హోదా సాధించదలచుకున్న పాలకులు కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో గానీ లేదా ఏదైనా స్వదేశీ విశ్వవిద్యాలయంలో గానీ తమపై వెలువడిన తీవ్ర విమర్శలను సంయమనంతో ఎదుర్కోలేరా? జీ-20 అధ్యక్ష స్థానం నుంచి మహోన్నత లక్ష్యాలను ప్రకటిస్తున్న మోదీ సర్కార్ ఎక్కడైనా గానీ తనపై వెలువడుతున్న విమర్శలకు ఎందుకు కలవరపడాలి? ప్రపంచ అగ్ర రాజ్యంగా ప్రభవించాలని భారత్ ప్రగాఢంగా ఆకాంక్షిస్తోంది. అయితే దేశీయ రాజకీయ వాస్తవాలు ఆ ఆకాంక్ష నెరవేరేందుకు ఎంతైనా అవరోధంగా ఉన్నాయి. ప్రపంచ వేదికలపై ప్రధానమంత్రి అద్భుతమైన ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శిస్తుంటారు. అయితే స్వదేశంలో ప్రజల మద్దతుపై పూర్తి నమ్మకం లేక ఆయన అనివార్యంగా ప్రజాకర్షక రాజకీయాలకు పాల్పడడం పరిపాటి అయింది. భారత్‌లో ప్రజాస్వామ్యం దాడికి గురవుతున్నదని కేంబ్రిడ్జి విశ్వద్యాలయంలో రాహుల్ గాంధీ (ఈ విమర్శను ఆయన తరచు చేస్తుంటారు) చేసిన వ్యాఖ్యలను బీజేపీ సవాల్ చేస్తోంది. చేయవచ్చు, అభ్యంతరం లేదు. అయితే 'భారత్ వ్యతిరేక' వ్యాఖ్యలు చేసినందుకు రాహుల్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ మంత్రులే పార్లమెంటు కార్యక్రమాలను స్తంభింపచేయడం పూర్తిగా భిన్నమైన విషయం. మరింత స్పష్టంగా చెప్పాలంటే ఇది అభ్యంతరకరం. ఎందుకంటే ఇందిరాగాంధీ కాలం నాటి ఇందిరే ఇండియా, ఇండియాయే ఇందిర' అన్న ముఖస్తుతి నినాదాన్ని ఇప్పుడు మోదీ పరంగా 'నవ' భారత్‌కు కూడా వర్తింపచేయాలని ప్రస్తుత పాలకులూ భావిస్తున్నారేమో?! తన రాజకీయ ప్రత్యర్థుల (వీరిలో చాలా మంది ఇప్పటికే ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల దర్యాప్తుల వేడిని చవిచూస్తున్నారు) తో నిరంతరం పగ తీర్చుకునే తత్వంతో ఘర్షణ పడడం వల్ల మోదీ ప్రభుత్వమే నిజానికి నష్టపోతోంది. అంతకంతకూ అస్తవ్యస్తమవుతోన్న ప్రపంచంలో ప్రజాస్వామిక సుస్థిరతకు ప్రతీకగా వెలుగొందుతున్న భారత్ విశ్వప్రతిష్ఠను ప్రాతిపదికగా చేసుకుని మరింత సమున్నతిని సాధించగల అవకాశాన్ని మోదీ సర్కార్ వ్యర్థం చేయడం లేదూ? ప్రపంచ వేదికలపై సకల జాతుల ప్రజలకు 'విశ్వగురు' కావాలని ఆకాంక్షిస్తూ ఇంట పేచీ కోరుగా, నిరంకుశ పాలకుడుగా వ్యవహరించడమేమిటి? పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నప్పుడల్లా ఆ ప్రజాస్వామ్య ఆలయం వద్ద భారీ సంఖ్యలో పోలీసులను మొహరించడమేమిటి? ఎవరి నుంచి ఎవరికి రక్షణ కల్పించదలచుకున్నారు? ప్రతిపక్షాలు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయం ప్రతిపక్షాలు ధర్నా నిర్వహించకుండా ముందు జాగ్రత్తగా చేపడుతున్న చర్యలు మన శక్తిమంతమైన, వివేకశీల ప్రజాస్వామ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయా? ఒక కఠిన పోలీసు రాజ్య వ్యవస్థను గుర్తుచేయడం లేదూ? విడ్డూరమైన వాస్తవమేమిటంటే మోదీ ప్రభుత్వం మునుపెన్నడూ లేని రీతిలో చాలా బలోపేతంగా ఉన్న సందర్భమిది. ఉమ్మడి లక్ష్యం, స్ఫూర్తిదాయక నాయకత్వం కొరవడిన ప్రతిపక్షాలు అనైక్యతతో యథావిధిగా కొట్టుమిట్టాడుతున్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికలకు సంసిద్ధమవుతున్న ప్రభుత్వం తన ప్రత్యర్థులను ప్రజలలో అప్రతిష్ఠపాలు చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నట్టు కన్పిస్తోంది. అవును మరి, విజయం సాధించేందుకు ప్రతీ అవకాశాన్ని ఉపయోగించుకునే వ్యూహాన్ని పాలకులు ఉద్దేశపూర్వకంగానే అనుసరిస్తున్నారు.

# దళిత బహుజనులే దేశ నిర్మాతలు

భారతదేశాన్ని హిందూ సాంస్కృతిక దేశంగా ప్రచారం చేస్తున్నారు. నిజానికి భారతదేశం అతి ప్రాచీనమైన నదీ నాగరికత, సంపద కలిగిన దేశం. ఆర్యులు భారతదేశానికి రాకముందే సింధూ నాగరికత ఇక్కడ పరిఢవిల్లింది. సింధూ నాగరికతకు ముందే మాతృస్వామ్య వ్యవస్థ ఇక్కడ విస్తృతంగా వర్ధిల్లింది. భారతదేశంలో తల్లి సంస్కృతి వర్ధిల్లిన క్రమంలో ఆహార సేకరణ జరిగింది. నిజానికి భారతదేశ భౌగోళిక స్వరూపాన్ని ఎవరు అర్థం చేసుకున్నారో, భారతదేశంలో ఉత్పత్తి క్రమాన్ని ఎవరు రూపొందించారో, ఇక్కడ కొండలు, లోయలు, జలపాతాలకు అనుగుణంగా ఎవరు తమ జీవన వ్యవస్థలను తీర్చిదిద్దుకున్నారో, ఎవరు భారతదేశ సంస్కృతీ వికాసానికి నిలువెత్తు సాక్ష్యాలో, ఎవరి అడుగుల చప్పుళ్ళతో ఇక్కడ కొండలు పులకరిస్తాయో ఇక్కడి నేల పండి ఒరుగుతుందో ఎవరు ఈ దేశానికి వలస వచ్చిన అనేక జాతులతో యుద్ధం చేసి కొన్నిసార్లు గెలిచి, కొన్నిసార్లు ఓడి ఈ దేశాన్ని ఒదిలిపెట్టకుండా తమ దేశీయతను చాటుకొన్నారో, ఎవరు అనేక తాత్విక ధారలకు సృష్టికర్తలో ఆ మూలవాసులకు, అస్పృశ్యులు అని పేరు పెట్టారు. వారి అణచివేతనే భారతదేశ చరిత్రగా తీర్చిదిద్దారు. భారతదేశాన్ని ఎందరో పాలకులు పరిపాలించారు. వారు భిన్న జాతులకు సంబంధించిన వారు. కాని సంస్కృతి అంతః ప్రవాహంగా ఉత్పత్తి పరికరాల పునాది మీదే నడుస్తుంది. ఒక గొడ్డలి ఎంతో పరిణామానికి మూలమైంది. ఒక్కొక్క ఉత్పత్తి పరికరం మన సంస్కృతినే మార్చి వేసింది. వలతో చేపలు పట్టడం ద్వారా, ఉలితో చెక్కను చెక్కడం ద్వారా ఎంతో పరిణామం జరిగింది. భారతదేశం ప్రతి పాలకునికి అర్థం కావాలని ఏమీ లేదు. ఆర్యులకు, యవనులకు, కుషానులకు, అరబ్బులకు, మొగలులకు, బ్రిటీష్ వాళ్ళకు, భారతదేశం అర్థం అయ్యిందని చెప్పలేం. వారంతా మూలధనాన్ని, మూల వాసుల్ని అణచివేయడానికి ప్రయత్నించిన వారే. క్రీస్తు పూర్వం 50 వేల సంవత్సరాల చరిత్రను వైదిక శఖం భారతీయ మూలవాసుల మూలాలను దెబ్బతీసింది. సంస్కృత భాషలోని కృత్రిమ కల్పనలు, నీచార్థాలను సృజించి, భారతీయుల సాంస్కృతిక మూలాలను దెబ్బ తీయడానికే ఎక్కువ ప్రయత్నం చేయడం జరిగింది. సామరస్యమూ, శాంతి, ప్రేమతో కూడిన మూలవాసుల భావనలను ధ్వంసం చేసే క్రమంలో బీభత్స, భయానక రసాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం వలన చాలా చరిత్ర వక్రీకరించబడింది. ప్రధానమంత్రి క్రైస్తవులకు, ముస్లీంలకు దగ్గర కమ్మంటున్నారు. నిజమైన సంస్కృతీ వికానం మతవాదుల్లో లేదు. హేతువాదులు, భౌతికవాదులు, అంబేద్కర్ వాదులు లౌకికవాదుల్లో వుంది. అసలు భారత దేశానికి మొదటి దర్శనం-చార్వాక దర్శనం, రెండవ దర్శనం- జైన దర్శనం, మూడు - బౌద్ధ దర్శనం, నాలుగు - సాంఖ్య దర్శనం. ఇవన్నీ నిరీశ్వర వాద దర్శనాలే. బౌద్ధ దర్శనం సాంఘిక సమానత్వానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలబడింది. బౌద్ధ దర్శనం మూలవాసుల నుండి జనించింది. పుట్టుక మరణం యొక్క మూలాలను అన్వేషించి మానవుడు ప్రకృతిలోనుండి జనిస్తాడు. ప్రకృతిలోకి నిర్యాణం చెందుతాడని తేల్చి చెప్పింది. శీలం అనగా నైతిక ప్రవర్తనని. నిష్కామం అనగా ప్రాపంచిక సుఖాల పట్ల వైముఖ్యం చూపటమని. వీరమనగా కృత నిశ్చయతని నిర్వర్తించదలుచుకున్న సత్కార్యాన్ని ఎలాంటి పరిస్థితుల్లోనూ మోసపోకుండా చేయడమే వీరమని, సాహస ప్రవర్తనమే కాంతి అని, సుఛ అనగా సత్యవర్తనమని, సంకల్పం అనగా నీ ధ్యేయ సాధన పట్ల స్థిర నిశ్చయంతో కృషి చేయటమని, మానవాళి పట్ల దయార్ద్ర దృష్టితో మెలగడం కరుణని సాటి వారి పట్ల సౌహార్ద్ర దృష్టితో మెలగడమే మైత్రి అని ఈ సౌశీల్య విధానాలు ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా పాటించాలని బుద్ధుడు ప్రభోదించాడు. బుద్ధుడు వ్యక్తి నిర్మలత్వానికి కూడా ప్రాధాన్యం ఇచ్చాడు. ఒక వ్యక్తి నిర్మలత్వానికి దురాశ, వ్యామోహం, అజ్ఞానం, ప్రాణహాని, దొంగతనం, వ్యభిచారం, అబద్ధమాడటం వంటి అవలక్షణాలు హానికరమని ఆయన ఉద్ఘోషించాడు. బుద్ధుని సిద్ధాంతాలు అప్పటి వరకు వైదిక సంస్కృతి ఆచరణ లోకి తీసుకు వచ్చిన మూఢ నమ్మకాలను, యజ్ఞ యాగాదులను వ్యక్తి స్వార్థాన్ని, దుష్ట ప్రవర్తనను ఖండించి నూత్న సామాజిక దృక్పథాన్ని ప్రబోధించాయి. బుద్ధుడు తన హేతువాద దృక్పథంతో మానవ మేథో



సంపత్తికనుగుణంగా ఎలా నూత్న సిద్ధాంతాన్ని రూపొందించాడో చెబుతూ జస్టిస్. ఆర్.ఆర్.భోలె ఇలా వ్యాఖ్యానించారు. బౌద్ధం శ్రామిక సంస్కృతికి అనుబంధంగా ముందుకు వచ్చింది. శ్రామిక కులాలన్నీ బౌద్ధంలో ఇమిడిపోయాయి. నిజానికి క్రీ॥పూ 6వ శతాబ్దం నుండి భారతదేశం బౌద్ధ సంస్కృతిలోనే నడిచింది. భారత రాజ్యాంగంలో అంబేద్కర్ బౌద్ధ సూత్రాలను పొందుపరిచారు. ఏ మతం వారైన ఆ మతాన్ని వ్యక్తిగతంగానే ఉంచుకోవాలి గాని, దాన్ని రాజ్యం మీదకు రుద్దకూడదు. నిజానికి భారతదేశ సంస్కృతీ నిర్మాతలైన దళితులు, బహుజనులు, ఆదివాసులు ఇప్పటికి నదుల్ని ప్రేమిస్తారు. వీరిలో హింసావాదం లేదు. హింసకు వీళ్ళు వ్యతిరేకులు. వీరు మానవ జీవన వికాస ప్రకాశితులు. వీరికి జీవించే హక్కు కావాలి. అయితే భారతదేశంలో ఈనాడు జీవించే హక్కు కాలరాయబడుతుంది. అయితే మతం, మత స్వేచ్ఛ గురించి చర్చించుకునే క్రమంలో మనం ప్రధానంగా గమనించాల్సింది ఏమిటంటే లౌకిక భావంతో వ్యవహరించాల్సిన ప్రభుత్వాలే మత తత్వాన్ని ప్రేరేపిస్తున్నాయి. మరోప్రక్క భారత రాజ్యాంగం అమలు జరిగిన రోజు జనవరి 26న రాజ్యాంగ స్ఫూర్తి దెబ్బతింటుందని భారతీయులందరూ ఆందోళనలో ఉన్నారు. 179 దేశాల్లో భారతదేశం 93వ స్థానానికి ఆర్థిక సూచిలో దిగజారి పోయింది. సుసంపన్నమైన భారతదేశంగా చెప్పబడుతున్న మన నేలలో ఆకలి చావులతో మరణిస్తున్న వారి సంఖ్య పెరగడం ఆశ్చర్యం. ముఖ్యంగా అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే వారి సంఖ్య కూడా పెరిగింది. కుల, మత, అసమానతలు నిరంతరం పెరుగుతున్నాయని అణచివేతలు, గృహహింస విపరీతంగా పెరిగిపోతున్నాయని సామాజిక సర్వేలు చెపుతున్నాయి. మరోప్రక్క కార్పోరేట్ పెట్టుబడిదారీ సామ్రాజ్యాన్ని అదానీ, అంబానీ వంటి శక్తులు అక్రమంగా విస్తరిస్తూ వెళ్తున్నాయి. మరోప్రక్క ఆంధ్రప్రదేశ్‌లోనే అదానీ గ్రూపులు గంగవరం, కృష్ణపట్నం పోర్ట్, విశాఖ ఉక్కు పరిశ్రమ, బందర్ పోర్ట్, కృష్ణపట్నం థర్మల్ పంప్డ్ స్టోరేజ్ జల విద్యుత్ ప్లాంట్లు కైవసం చేసుకుంటూ వెళుతున్నారు. అదాని ఎంటర్‌ప్రైజెస్ ముఖ్యంగా దేశంలోని అతిపెద్ద బొగ్గు వాణిజ్య సంస్థ గానూ, అతిపెద్ద ప్రైవేట్ ఎయిర్ పోర్ట్ ఆపరేటర్ గాను విస్తరిస్తూ వెళ్తుంది. 2018లో భారత ప్రభుత్వం ఆరు విమానాశ్రయాలను అదానీ గ్రూప్‌కి ధారధత్తంగా ఇచ్చింది. అహ్మదాబాద్, మంగుళూరు, లక్నో, జైపూర్, గౌహతి, తిరువనంతపురం ఇలా భారత ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేటు వ్యక్తులకు అధీనం చేయడం వల్ల భారతదేశంలో దళిత బహుజన యువకులకు ఉద్యోగ వసతి గగనకుసుమం అయింది. మోడీ పాలనలో వ్యవసాయరంగం అతి దారుణంగా దెబ్బతిన్నది. ఇది వ్యవసాయ ఉత్పత్తులు తగ్గడం మూలంగా కాదు. వ్యవసాయ ఉత్పత్తి ధరలు విపరీతంగా పడిపోవడం వల్లనే అన్నది యదార్థం. పండిన పంటకు గిరాకీ సరిగా ఉండకపోవడం ఒకవైపు, గిట్టుబాటుగాని మద్ధతు ధరలు మరోవైపూ, దీనితో పాటు ఆర్థిక సంస్కరణల్లో భాగంగా యూజర్ చార్జీలు పెరిగిపోవడం, అనేక వ్యవసాయ ఇన్‌పుట్లపై సబ్సిడీలు తగ్గించడం ఒకవైపు, ఉత్పత్తి ఖర్చు పెరిగిపోవడం మరోవైపు. ఫలితంగా వ్యవసాయం గిట్టుబాటు కాకుండా పోయింది. రైతులు రుణగ్రస్తులయ్యారు. లక్షలాది మంది జీవన వ్యవస్థలు కుంటుపడ్డాయి గ్రామాల నుంచి వలస వెళ్ళిపోతున్నారు. ఈ సంక్షోభం నుండి రైతాంగాన్ని కాపాడటానికి బదులు వ్యవసాయ రంగం కార్పోరేటీకరణను ప్రోత్సహిస్తున్నది. ప్రపంచ వాణిజ్య (డబ్ల్యూ.టి.ఓ.) షరతులు కూడ మన దేశ రైతాంగానికి ప్రతికూలంగా ఉన్నాయి. బి.జె.పి. తన సంఖ్యా బలంతో పార్లమెంటును మతవాద భావజాలలకు వేదికగా మార్చింది. పార్లమెంటరీ కమిటీల పరిశీలనలు లాంటి పద్ధతులు పార్లమెంటరీ ప్రోసీజర్లు లేకుండానే చట్టాలు అత్యధిక చేయబడుతున్నాయి. ముఖ్యమైన చట్టాలు ఎలాంటి చర్చ లేకుండానే గందర గోళాల మధ్యనే పాసవుతున్నాయి. పార్లమెంటులో అంతర్గత నియంతృత్వం కొనసాగుతుంది. రాజ్యాంగం పార్లమెంటులో అనేకసార్లు ఉల్లంఘించబడుతుంది. పార్లమెంటు పట్ల తన జవాబుదారీ తనం నుండి మోడీ ప్రభుత్వం తప్పుకుంటున్నది. నూట పదకొండుమంది ఎస్.సి., ఎస్.ఎస్‌టి. ఎం.పి.లు పార్లమెంట్‌లో సామాజిక న్యాయాన్ని సాధించుటలో నిరంతరం విఫలం అవుతున్నారు. మహిళా ఎం.పి.ల హక్కుల పోరాట స్వరాలు ఆర్తనాదాలుగా మిగిలిపోతున్నాయి. ఆయా భాషా రాష్ట్రాల హక్కుల పోరాటాలను పార్లమెంటు వ్యవస్థలో విస్తరిస్తూ వెలుతుంది. మోడీ పాలనలోనూ అదే జరుగుతున్నది. సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, ప్రజాస్వామ్యం, మానవహక్కులు, మొదలైన వాటన్నింటినీ వాగ్దానం చేస్తున్న భారత రాజ్యాంగం వర్ణ వివక్షతతో వ్యవహరిస్తుంది. పేదలకు భూమి పంపకం నిలిపివేసింది. గిరిజనుల భూముల రక్షణను నిరాకరిస్తుంది. ఆదివాసుల జీవన ప్రమాణాలు విద్యా వైద్య వసతులు నానాటికి కుంటుపడుతున్నాయి. రక్తలేమి స్త్రీల సంఖ్య పెరుగుతుంది. గర్భవతులకు, విధవరాండ్లకు సంరక్షణ లేదు. ఆర్థిక సామాజిక, రాజకీయ అంతరాలు పెంచివేయటానికి ఈ ప్రభుత్వం తోడ్పడింది. అతి కొద్ది మందిగా ఉన్న అత్యధిక సంపన్నులను ఒకవైపు, అత్యధికులైన అతి పేదలను మరొక వైపున నిలిపింది. ఈ విషయంగా మనం తప్పక బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను మననం చేసుకోవలసిన అవసరం ఉంది. సామాజిక అసమానతలు తొలగించే క్రమంలోనే ఆర్థిక అసమానతలు తొలగడమే గాక అంబేద్కర్ శ్రామికవర్గం హక్కులు, ప్రాతినిధ్యం, సాధికారతల గురించి కూడా చాలా వివరణాత్మకమైన వివరణలు 1943 సెప్టెంబర్ 6,7 తేదిల్లో కొత్త ఢిల్లీలో జరిగిన కార్మిక సమ్మేళనంలో ఇచ్చిన మహోపన్యాసం చాలా విశ్లేషణాత్మకమైంది. అందులోని చాలా అంశాల ఉల్లంఘన మనకు ఈనాడు దృశ్యీకృతం అవుతుంది. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ కింద అత్యధికుల అభీష్టం మేరకు శాసన విధానం, పాలనా విధానం ప్రస్తుత పరిస్థితిలో జరుగుతున్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ కింద ఎన్నికలలో అత్యధికులు దేశం యొక్క పరిశ్రమలలో సాంఘికత్వం, సంస్కృతి వైపుకు మొగ్గు చూపవచ్చు. తదుపరి వచ్చే ఎన్నికలలో అత్యధికులు దాని వ్యతిరేకతలు తెలుపవచ్చు. దేశ సాంఘికత్వానికి వ్యతిరేకతను అత్యధికులు వారి చట్టాలు రూపొందించగల శక్తిని ఉపయోగించవచ్చు. లేక దేశ సాంఘికత్వానికి అనుకూలంగా అత్యధికులు చేసిన దానిని చెరిపివేయవచ్చు. దేశ సాంఘికత్వానికి అనుకూలత దాని చట్ట రూపకల్పన శక్తిని ఉపయోగించి ఇది వరకు వారి వ్యతిరేకులు చేసిన దానిని మార్చవచ్చు. ఎవరైతే సంఘానికి ఆర్థిక నిర్మాణాన్ని, దేశ సాంఘికత ఆధారంగా రూపకల్పన చేయదల్చారో వారు ప్రాథమిక ఆవశ్యకతను విస్మరించకుండా పూర్తిచేయాలని గుర్తించుకోవాలి. అటువంటి సాధారణ న్యాయపరమైన అంశాలను ఒక సాధారణ ఆధిక్యతతో ఎవ్వరి రాజకీయ భవిష్యత్తు ఎప్పటికీ హేతుబద్ధమైన కారణాలతో నిర్ణయింపబడవో అట్టి వారికి చేయడానికి, చేయలేకపోవడానికి హక్కు ఉంది. ఈ విధమైన కారణాలతో రాజకీయ ప్రజాస్వామ్యం ఈ సాధనకు సరిపడదు. సంఘ ఆర్థిక నిర్మాణాన్ని రాజ్యాంగం నిర్దేశించాలన్న ప్రతిపాదనకు అనుకూలమైన ఈ విషయం నిర్వివాదాంశం, ఆర్థిక నిర్మాణం విధానం ఎలా ఉండాలన్నదే మిగిలి ఉన్న ప్రశ్న. ఇక్కడ మొత్తం ఈ మూడు విధానాల నుండి ఎంపిక చేయాలి. 1. పెట్టుబడిదారి విధానం, 2. సోషలిజం, 3.కమ్యూనిజం. శ్రామికుల ఎంపిక ఎలా ఉండాలి? శ్రామికులు పెట్టుబడిదారి విధానాన్ని ఎంపిక చేసుకోలేరు, ఆ విధంగా పెట్టుబడిదారి విధానాన్ని ఎంపిక చేసుకుంటే శ్రామికులు వారి స్వేచ్ఛను కోల్పోతారు. ఈ విధానంలో శ్రామికులకు ఒక వెసులుబాటుంది. అది వారి భవితవ్యానికి ముఖ్యమైన ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛ సంతోషాలు పొందడంలో ప్రజాస్వామ్య దేశాలు అవలంబించే ఒకే ఉపాయం ఏంటంటే ప్రభుత్వ అధికారాన్ని రాజకీయ రంగంలో తక్కువగా జోక్యం చేసుకోవడం. చాలా శక్తివంతమైన వ్యక్తుల ఆధిక్యతను అణచటానికి సాధారణ శాసనాధికారాన్ని మేల్కొల్పి, తక్కువ శక్తివంతమైన ఆర్థికరంగంపై అసంబద్ధమైన ఇబ్బందులను విధించకుండా ఉండడం. ఈ అంబేద్కర్ ఆలోచనలు రాను రాను భారతీయ సమాజాన్ని పునఃనిర్మించడానికి అత్యవసరం అవుతున్నాయి. ఆయన రాజ్యాంగ రచన ముందు, వెనుక అన్ని తరగతుల ప్రజల జీవన ప్రమాణాలను దర్శించారు. ఆయన ప్రధానంగా భావించిన విషయం భారతదేశానికి అనేక మతాలు వచ్చాయి, అనేక మతాలు ఇక్కడే ఆవిర్భవించాయి. అయితే ఏ మతాధిపత్యంలోకి భారతదేశం వెళ్ళకూడదు. భారతదేశం లౌకిక రాజ్యంగానే మనగలగాలి. భారతదేశంలో ప్రతీ పౌరుడు ఒకే సామాజిక, ఆర్థిక, రాజకీయ గౌరవాన్ని కలిగి ఉండాలి. అలా ఉన్నప్పుడే నేను రూపొందించిన రాజ్యాంగం అన్ని దిశలా ప్రతిఫలిస్తుంది. ముఖ్యంగా తరతరాలుగా అణచివేయబడిన స్త్రీలు ఆత్మగౌరవంతో, ఆత్మస్థైర్యంతో, ఆర్థిక ప్రతిపత్తితో స్వావలంబనతో జీవించే పరిస్థితులు రావాలి. ఎందుకంటే భారతదేశంలో ఇప్పటికీ స్త్రీలు అవమానించబడుతున్నారు. అణగద్రొక్కబడుతున్నారు. ఆత్మన్యూనతకు గురి చేయబడుతున్నారు. గృహహింసకు బలవుతున్నారు. ఇంకా మన సమాజం పితృస్వామిక ఆధిపత్యంలోనే ఉంది. స్త్రీ విముక్తి రాజ్యాంగ సూత్రాల ఆచరణ నుండే లభిస్తుంది. 1946లో రాజ్యాంగ పరిషత్ డిసెంబర్ 9న తొలిసారిగా సమావేశం అయ్యింది. 1947 ఆగష్టు 15న అది స్వతంత్ర భారత సర్వసత్తాక రాజ్యాంగ పరిషత్ అయ్యింది. 1948 నవంబర్ 4న రాజ్యాంగ ముసాయిదా అంబేద్కర్ సమర్పించారు. 1949 నవంబర్ 26న తుది రాజ్యాంగాన్ని ఆమోదించారు. డ్రాఫ్టింగ్ కమిటీ ఛైర్మన్‌గా డా॥బి.ఆర్.అంబేద్కర్ దీనిని సమర్పించారు. 1947 ఆగష్టు 15 నుంచి 1950 జనవరి 26 మధ్య అవసరమైన మార్పులు చేయబడ్డాయి. డా॥బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ రూపకల్పన కృషిలో తన ఆరోగ్యాన్ని కూడా ఫణంగా పెట్టారు. అందుకే ఆయన భారత దేశంలోని ప్రజలందరు ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, రాజకీయ సాంకేతిక రంగాలన్నింటిలో సమానతను సాధించుకోవడమే ఈ రాజ్యాగం యొక్క లక్ష్యమని ప్రకటించారు. ఆ మార్గంలో నడుద్దాం......

**డాక్టర్. కత్తి పద్మారావు**
**దళిత ఉద్యమ నేత**
**9849741695**

## అక్రమ దాడులను ఖండిస్తున్నా: యువ దళిత నాయకులు



ఏలూరు, ప్రజాపాలన, ప్రతినిధి: జిల్లాలని ఏలూరు నగరం ఆదివాసీలపై దళిత మహిళలపై అన్యాయ అక్రమ దాడులను ఖండిస్తూ ఏలూరులో కుల సంఘాలకు అతీతంగా యువ దళిత నాయకులు యువజన జేఏసీగా ఏర్పడి నిరసన దీక్ష చేయడం జరిగింది. సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ త్వరలోనే ఏలూరు జిల్లా వ్యాప్తంగా యువజన జె ఎ సి ఏర్పాటు చేసి ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీలకు, ఎక్కడ అన్యాయం జరిగిన యువజన జేఏసీ తరుపున అండగా ఉండి వారికోసం న్యాయపోరాటం చేస్తామని, ఈ రాష్ట్ర ప్రభుత్వం బాధితుల పక్షాన నిలబడకపోతే, వారికి తగిన న్యాయం చేయకపోతే, దాడులు చేసే వారిపై ప్రతి దాడులు చేయడానికి కూడా వెనుకాడం ఈ సందర్భంగా నాయకులు తెలిపారు, ఈ కార్యక్రమంలో నూకపెయ్యి కార్తీక్, ఉపాసక పాము రవీంద్రనాథ్, ఉపాసక మత్తే గౌతమ్ సిద్ధార్థ్ (బాబి), రెల్లి సంఘ నాయకులు బంగారు రజిని కుమార్, దళిత నాయకులు కాపుదాసి రవికుమార్, కాంద్రు రవితేజ, ప్రత్తిపాటి వినీత్, మేతర అజయ్, బీసీ నాయకులు రాజు, సొంగా మధు, పిట్టా రాహుల్,గంగాధర్, జిజ్జువరపు ప్రతాప్, పొట్ల విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా నూతన కమిటి ఏర్పాటు: జిల్లా అధ్యక్షుడు గుత్తికోండ - మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : బిజెపిని బలోపేతం చేసేందుకు జిల్లా నూతన కార్యవర్గం కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు అన్నారు. శుక్రవారం స్థానిక బిజెపి కార్యలయంలో కిసాన్‌మెర్చ రాష్ట్రప్రధాన కార్యదర్శి బుచ్చిరాజు, రాష్ట్ర మహిళ కార్యదర్శి బోగధి రామదేవి, .జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబుల సమక్షంలో జిల్లా నూతన కమిటి ఏనుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా దివి చిన్మయ్య, నడకుదిటి గాయత్రి, తోట రంగధ్, తిరుమళశెట్టి శంకర్, వల్లపర్ల వెంకటేశ్వరరావు, వల్లభుని భిక్షం, పాలెపొగు లక్ష్మి, అట్లూరి దిలీఫ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులుగా అంగడాల సతీష్, తుంగల మురళీకృష్ణ, సుదర్శనం శేషుకుమార్, పుప్పాల రామాంజనేయులు, కార్యదర్శులుగా దొండపాటి శ్రీనివాసరావు, గాజుల సిద్ధార్థ, బండ్ల గంగాధర్, పామర్తి పవన్, దింటకుర్తి పద్మజ, కోశాధికారిగా వై.వి.ఆర్.పాండురంగారావు, జిల్లామోర్చా అధ్యక్షులు యువమోర్చాఅధ్యక్షులుగా ఎన్.అయోధ్యరామ్, కిసాన్‌మోర్చాకు దోనేపూడి శివరామయ్య, మహిళా మోర్చాకు శలంకాయల లీలాకుమారి, ఎస్‌సి మోర్చాకు సిహెచ్ రాజశేఖర్, ఎస్‌టీ మోర్చాకు పేరం శ్రీనివాసరావు, ఓబిసి మోర్చాకు పోలన ఆశోక్‌కుమార్‌లు నిమించి వారు పలువురు అభినందలు తెలిపారు.

## వ్యాదిగస్తులకు పౌష్టికాహారం అందిచడం అభినందనీయమం: ప్రభుత్వ అసుపత్రి సూపరిండెంట్ ఇందిరాదేవి



గుడివాడ : వరల్డ్ టీబి డే ను పురస్కరించుకొని ఎన్‌జివోస్ అధ్వర్యంలో పౌష్టికాహారం అందిచడం అభినందనీయమాని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ ఇందిరాదేవి అన్నారు. శుక్రవారం స్థానిక గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జాతీయ క్షయ వ్యాధి దేను పురష్కరించుకుని ప్రజలలో అవగాహణ కల్పించేందుకు క్షయవాధి నిర్మూలన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి సూపరిండెంట్ ఇందిరా దేవి ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార కిట్లను వ్యాధిగ్రస్తులకు అందించి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ గుడివాడ యూనిట్ అధ్యక్షుడు ఫరీద్ భాష, పలువురు వైద్యులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## యాదవ సేవ సంఘంచే వృద్దులకు భోజనం అందజేత



గుడివాడ : యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పాటిమిద గల కరుణావీ ం లోని వృద్ధులకు భోజన పంపిణి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు హరికుమార్ మాట్లాడుతూ నర్రా మనోజ్‌చౌదరి పుట్టినరోజున వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్, కమిటి సభ్యులు మాకుల సత్యనారాయణ, జాజుల తాతారావు, బొగ్గరపు తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామోదయం కార్యక్రమం సమస్యల పరిష్కారానికి మార్గం

పల్నాడు జిల్లా .నరసరావుపేట. మార్చి 24 (ప్రజాపాల ప్రతినిధి): గ్రామోదయం కార్యక్రమం సమస్యల పరిష్కారానికి ఒక మార్గం అని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం గ్రామోదయం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన కారంపూడిలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పర్యటించారు. ముందుగా కారంపూడిలోని



తండాలో అయన పర్యటించి తండా వాసులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటర్ ట్యాంక్ వద్ద లీకేజీతో నీరు వృధా అవుతుందని తండా వాసులు జాయింట్ కలెక్టర్ కు తెలపగా సమస్య పరిష్కరానికి కృషి చేయాలని పంచాయతీ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. అలగే కొన్నిచోట్ల విధి దీపాలు సక్రమంగా పనిచేయటం లేదని ఆ ప్రాంతవాసులు జాయింట్ కలెక్టర్ దృష్టికి తేవటంతో విద్యుత్ శాఖ అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. అనంతరం అంగనవాడి పర్యవేక్షకులతో జాయింట్ కలెక్టర్ సమావేశమై అంగన్వాడీ సెంటర్ ద్వారా చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించి ముఖ్యంగా గర్భిణీల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని అయన ఆదేశించారు. అనంతరం ఆదినారాయణ కాలనీలోని తడి చెత్త పొడి చెత్త కేంద్రాన్ని అయన సందర్శించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించి ఏర్పాట్లు చాలా చక్కగా ఉన్నాయని పంచాయతీ అధికారులను సర్పంచ్ ని అయన అభినందించారు. అక్కడే ఉన్న పారిశుధ్య కార్మికులతో జేసి మాట్లాడుతూ పారిశుధ్య పరిరక్షణ కార్యక్రమనికి గ్రామాల లో పారిశుధ్య కార్మికుల కృషి ఎంతగానో ఉంటుందని అయన అన్నారు. కార్మికులతో మీకు జీతాలు సక్రమంగా వస్తున్నాయా అని అడిగి తెలుసుకొని ప్రతినెల సక్రమంగా వస్తున్నాయని పంచాయతీ కార్మికులు జే. సి దృష్టికి తెచ్చారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో కలిసి అల్పాహార కార్యక్రమన్ని అయన చేపట్టారు. అనంతరం ఇటీవల సమస్యగా ఉన్న డొంక పోరంబకు భూమిని జాయింట్ కలెక్టర్ సందర్శించి ఇక్కడ డొంక పోరం బకు భూమి ఎటువంటి కబ్జాకు గురికలేదని భవిష్యత్తులో కూడా డొంక పోరంబకు భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేక చొరవ చూపాలని తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ ను జె. సి ఆదేశించారు. అనంతరం గిరిజన ఆశ్రమ నూతన భవనం నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని అయన పరిశీలించారు. మండల స్థాయి అధికారులతో కలిసి అయన పర్యటన ఎంతో ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపి వేకల. శారదశ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్. షఫీ, పల్నాడు జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్. అక్బర్ జానీ భాషా, కారంపూడి సర్పంచ్ రామావత్. ప్రమీలభాయి తేజా నాయక్, కొమ్ము. చంద్రశేఖర్, తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డి, పంచాయతీ విస్తరణ అధికారి సత్యప్రసా ద్, పిహెచ్ సి వైద్యం అధికారి బత్తుల. దుర్గరావు, పంచాయతీ కార్యదర్శి కాసిన్య నాయక్, ఆర్. డబ్ల్యూ.ఎస్ ఏఈ వెంకటేష్, పి.ఆర్ ఏఈ శ్రీనివాసరెడ్డి, ఏపిఓ కొండలు, ఏపిఎం ఆశీర్వాదం, విద్యుత్ శాఖ ఏఈ కోటేశ్వరరావు, పలు శాఖల అధికారులు, పలువురు విఆర్ఓ లు అంగనవాడి కార్యకర్తలు, ఆశ వర్క ర్లు ప్ర జా ప్ర తి ని ధు లు పాల్గొన్నారు.

## బాపట్ల మున్సిపల్ హైస్కూల్ విద్యాశాఖ అధికారి రామారావు సందర్శించారు



బాపట్ల జిల్లా ప్రజా పాలన మార్చి 24: బాపట్ల మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు గత రెండు రోజుల క్రితం స్కూల్ యూనిఫాంలో వైన్ షాప్ ల దగ్గర వీడియో సోషల్ మీడియాలో హల్చల్ చేయటంతో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఈరోజు స్కూల్ ని సందర్శించి హెచ్ఎం ను ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను విచారించి తగు చర్యలు తీసుకోవాలని. ఈ సమస్యలు మరల జరగకుండా సమావేశంలో బాపట్ల టౌన్ సిఐ పి . కృష్ణయ్య కు తెలియజేయడం జరిగింది ఎస్సై రఫీ మరియు ఎస్సై సింగయ్య, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దళిత వాడలకు శ్మశాన వాటిక భూసేకరణ చెయ్యాలి

**పివీ రావు మాల మహానాడు ఉమ్మడి కృష్ణ జిల్లా అధ్యక్షులు గోగులమూడి రాజు**



పెనమలూరు ప్రజాపాలన ప్రతినిధి :కంకిపాడు మండలం కుందేరు గ్రామం ఎస్సీ శ్మశాన వాటికకు భూమి కేటాయించి భూసేకరణ చేయాలని పివి రావు మాల మహానాడు ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు గోగులమూడి రాజు శుక్రవారం నాడు కంకిపాడు మండల తాహసిల్దార్ టి.సతీష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోగులమూడి రాజు మాట్లాడుతూ స్మశాన వాటిక లేని దళితవాడలకు భూమి సేకరించాలని ప్రభుత్వ ఆదేశించిన ఫలితం లేకుండా పోతుందని అన్నారు. మండలంలో ఉన్న దళితవాడలకు భూమి సేకరించి నిధులు కేటాయించి బోరు, షెడ్డు, నిర్మాణం ద్వారా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు నియోజకవర్గం అధ్యక్షులు పైయర్థ రామకృష్ణ. నియోజకవర్గం సలహాదారులు బేతాళ అజయ్ బాబు. తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ కృషి చేస్తున్న తీరు అభినందనీయం: చంద్రబాబు నాయుడు

బాపట్ల జిల్లా ప్రజా పాలన మార్చి 24 : తెలుగుదేశం పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని బాపట్ల నియోజకవర్గంలో విస్తృతంగా చేపడుతూ పార్టీ పటిష్ఠతకు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ కృషి చేస్తున్న తీరు అభినందనీయం అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అభినందించారు.శుక్రవారం మంగళగిరి సీకే కన్వెన్షన్ నందు జరిగిన పార్టీ జోనల్ 3 సమీక్ష సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ పరిధిలో బాదుడే బాదుడు సభ్యత్వ నమెదు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమ నిర్వహణలో బాపట్ల నియోజకవర్గం రెండో స్థానంలో నిలిచింది అని తెలిపారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ గారు మాట్లాడుతూ. బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ గా నన్ను నియమించిన దగ్గర నుండి కూడా పార్టీ నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తున్నాను.పార్టీ పిలుపు మేరకు బాదుడే బాదుడు గాని,సభ్యత్వ నమోదు గానీ ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గాని అందరిని కలుపుకుని ప్రతి నిత్యం ప్రజలలో ఉండేలా నిర్వహించడం జరిగింది.నన్ను అనునిత్యం ప్రోత్సహిస్తున్న మా అధినేత చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ కి, ప్రతి కార్యక్రమం విజయవంతం చేయడానికి అహర్నిశలు తన వెన్నంటి నడుస్తున్న బాపట్ల నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు నరేంద్ర వర్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జోన్ 3 సమీక్ష సమావేశానికి బాపట్ల నియోజకవర్గ ముఖ్య నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జ్ లు, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శి లు ఈక్రమంలో పాల్గొన్నారు.






## ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ గ్లోబల్ బిజినెస్ అంశంపై రెండు రోజుల సదస్సు



నాగార్జున విశ్వవిద్యాలయం (గుంటూరు), ప్రజాపాలన ప్రతినిధి : శాస్త్ర సాంకేతిక రంగాలలో సాధిస్తున్న పురోగతి ఫలితంగా సులభతర అంతర్జాతీయ వ్యాపారం సాధ్యమైందని అచ్చార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి అచార్య పట్టేటి రాజశేఖర్ అన్నారు. విశ్వవిద్యాలయం ఇంటర్నేషనల్ బిజినెస్ స్టడీస్ విభాగం నేతృత్వంలో ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ గ్లోబల్ బిజినెస్ అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల సదస్సును శుక్రవారం ఉపకులపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు అంతర్జాతీయంగా జరుగుతున్న మార్పులను నిరంతరం అధ్యయనం చేయాలన్నారు. ఐఐఎం అహ్మదాబాద్ ప్రొఫెసర్ ఆచార్య నరసింహన్ రవిచంద్రన్ మాట్టాడుతూ సాంకేతికలో వచ్చిన మార్పులు ప్రపంచగతినే మార్చివేస్తున్నాయన్నారు. సేవారంగం ప్రపంచాన్ని శాసిస్తుందని, సగటు మనిషి వ్యయం ఊహించని విధంగా మారిపోతుందని, తదనుగుణంగా మరిన్ని సేవలను వినియోగదారుడు ఆశిస్తున్నాడని అన్నారు. లక్నో ఐఐఎం ప్రొఫెసర్ అచార్య ఎస్ వెంకట్ మాట్టాడుతూ అంతర్జాతీయ వ్యాపార రంగంలో సప్లయ్ చైన్ మేనేజ్ మెంట్ కీలక భూమిక పోషిస్తుందన్నారు. ఇంటర్నేషనల్ బిజినెస్ ను అభ్యసించే ప్రతి ఒక్కరూ ఆదునిక సాంకేతికను సైతం అలవరుచుకోవాలన్నారు. మిజోరాం సెంట్రల్ యూనివర్శిటీ నుండి అచార్య ఎన్విఆర్ జ్యోతి కుమార్ మాట్టాడుతూ అంతర్జాతీయ వ్యాపార రంగలో సృజనాత్మకత పెద్దపీట వేస్తుందన్నారు. అచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అగ్రిబిజినెస్ విభాగ అధినేత అచార్య సత్యగోపాల్ మాట్లాడుతూ అగ్రి బిజినెస్ లో విస్తృత అవకాశాలు ఉన్నాయని, వ్యవసాయరంగంలో ఆధునీకరణ ఫలితంగా ప్రస్తుతం పలు మార్పులు చోటుచేసుకుంటున్నాయని వివరించారు. పాండిచ్చేరీ సంట్రల్ యూనివర్సిటీ నుండి అచార్య శ్రీనివాసులు మాట్టాడుతూ రానున్న రోజులలో సాంకేతికత క్రీయాశీలకం కానుందన్నారు. శనివారం కూడా జరగనున్న ఈ సదస్సులో దేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల నుండి పలువురు అచార్యులు ప్రసంగించనున్నారు.

దక్షిణ మధ్య రైల్వే
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై పొందవచ్చును.

**Open e-Tender Notice No. DRM/Works/SC/37-43/2023/OT, Dt. 21.03.23** PUB/0285

భారత రాష్ట్రపతి కోసం మరియు తరపున, దిగువ సంతకం చేసినవారు 13.04.2023న 14.00 గంటల వరకు క్రింది పనుల కోసం ఇ-టెండర్‌ను ఆహ్వానిస్తారు.

వరుస నెం.: 01 e-Tender No.: 37_CR_SC_23_OT పని పేరు: సికింద్రాబాద్ డివిజన్: SC-KZJ విభాగం SW 1) కాజీపేట స్టేషన్‌లో 12మీ వెడల్పు గల FOB ఏర్పాటు. SW 2) కాజీపేట స్టేషన్‌లో 03 ఎస్కలేటర్ల ఏర్పాటు. SW 3) కాజీపేట, యాదాద్రి & జనగాం స్టేషన్‌లలో ఒక్కొక్కటి 02 సంఖ్యల లిఫ్టులను ఏర్పాటు చేయడం. SW 4) కాజీపేట, యాదాద్రి & జనగాం స్టేషన్లలో COPల ఏర్పాటు (అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద). సుమారు టెండర్ విలువ: రూ. 17,87,21,455/- EMD.: రూ. 10,43,600/-
నెలల్లో పూర్తి కాలం: 10 నెలల్లో నిర్వహణ కాలం: 36

వరుస నెం.: 02 e-Tender No.: 38_N_SC_23_OT పని పేరు: సికింద్రాబాద్ డివిజన్: KZJ-BPQ విభాగం: SW 1) రామగుండం స్టేషన్ వద్ద 12 m వెడల్పు FOB ప్రతిపాదించబడింది SW 2) రామగుండం వద్ద ప్రతి స్టేషన్‌కు 02 లిఫ్ట్‌ల సంఖ్యను ప్రతిపాదించింది, మంచిర్యాల్, పెద్దపల్లి స్టేషన్లు. SW 3) రామగుండం మరియు మంచిర్యాల్ స్టేషన్‌లలో ప్రతి స్టేషన్‌కు 03 సంఖ్యల ఎస్కలేటర్‌లను ప్రతిపాదించారు. SW 4) Sr.DEN/North/SC విభాగం (అమృత్‌భారత్ స్టేషన్ స్కీమ్ కింద) కింద రామగుండం, మంచిర్యాల్ మరియు పెద్దపల్లి స్టేషన్‌లలో ప్రతి స్టేషన్‌కి COPలు ప్రతిపాదించబడ్డాయి. సుమారు టెండర్ విలువ: రూ. 16,07,93,564/- EMD.: రూ. 9,54,000/- నెలల్లో పూర్తి చేసే కాలం: 10 నెలల్లో నిర్వహణ కాలం: 36

వరుస నెం.: 03 e-Tender No.: 39_W_SC_23_OT పని పేరు: సికింద్రాబాద్ డివిజన్: VKB-PRLI విభాగం SW 1) బీదర్ & పర్లీ వైజనాథ్ స్టేషన్‌లలో 12మీ వెడల్పు గల FOB ఏర్పాటు. SW 2) బీదర్ & పార్లీ వైజనాథ్ స్టేషన్లలో ఒక్కొక్కటి 3 ఎస్కలేటర్ల ఏర్పాటు. SW 3) బీదర్, పర్లీవైజనాథ్ & జహీరాబాద్ స్టేషన్లలో ఒక్కొక్కటి 02 సంఖ్యల లిఫ్టుల ఏర్పాటు. SW4) బీదర్, పర్లీవైజనాథ్ & జహీరాబాద్ స్టేషన్లలో COPల ఏర్పాటు (అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద). సుమారు టెండర్ విలువ: రూ. 31,51,62,408/- EMD.:రూ 17,25,800/-
నెలల్లో పూర్తి కాలం: 10 నెలల్లో నిర్వహణ కాలం: 36

వరుస నెం.: 04 e-Tender No.: 40_W_SC_23_OT పని పేరు: సికింద్రాబాద్ డివిజన్: SC-WADI విభాగం SW 1) వికారాబాద్ & తాండూర్ స్టేషన్లలో 12మీ వెడల్పు గల FOB ఏర్పాటు. SW 2) వికారాబాద్ మరియు తాండూరు స్టేషన్లలో ఒక్కొక్కటి 03 ఎస్కలేటర్ల ఏర్పాటు. SW 3) వికారాబాద్ మరియు తాండూరు స్టేషన్లలో ఒక్కొక్కటి 02 సంఖ్యల లిఫ్టులను ఏర్పాటు చేయడం. SW 4) వికారాబాద్ & తాండూరు స్టేషన్లలో COPల ఏర్పాటు (అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద). సుమారు టెండర్ విలువ: రూ. 24,67,11,513/- EMD.:రూ. 13,83,600/- నెలల్లో పూర్తి కాలం: 10
నెలల్లో నిర్వహణ కాలం: 36

వరుస నెం.: 05 ఇ-టెండర్ నెం.: 41_S_SC_23_OT పని పేరు: సికింద్రాబాద్ డివిజన్: KZJ-BZA & DKJ-MUGR విభాగం - అమృత్ భారత్ స్టేషన్ పథకం SW కింద స్టేషన్ల సాఫ్ట్ అప్ గ్రేడేషన్ 1) వరంగల్‌లో 12మీ వెడల్పు FOB స్టేషన్లు. SW 2) వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాచలం రోడ్ & మధిర స్టేషన్లలో అదనపు COPలు మరియు ప్రస్తుత COPలకు మెరుగుదలలను ప్రతిపాదించారు. SW 3) వరంగల్ స్టేషన్‌లో 03 నంబర్ల లిఫ్టులు, ఖమ్మం స్టేషన్‌లో 2 నంబర్ల లిఫ్టులు మరియు మధిర స్టేషన్‌లో 02 నంబర్ల లిఫ్ట్‌లను ప్రతిపాదించారు. SW 4) వరంగల్ స్టేషన్‌లో 04 ఎస్కలేటర్‌లు మరియు ఖమ్మం స్టేషన్‌లో 03 ఎస్కలేటర్‌లను ప్రతిపాదించారు. సుమారు టెండర్ విలువ: రూ. 36,00,13,425/- EMD.:రూ. 19,50,100/- నెలల్లో పూర్తి కాలం: 10 నెలల్లో నిర్వహణ కాలం: 36

వరుస నెం.: 06 ఇ-టెండర్ నెం.: 42_S_SC_23_OT పని పేరు: KZJ-KI విభాగం: ఫార్మేషన్ ట్రీట్‌మెంట్ ద్వారా జియో టెక్స్‌టైల్‌తో పాటు బ్లాంకెటింగ్ మెటీరియల్‌తో పాటు కి.మీ: 530.30 నుండి 539.00 8.70 KMలు మరియు KM 10 నుండి 359 వరకు Sr.DEN / సౌత్ / SC సెక్షన్ కింద DN లైన్‌లో మొత్తం 20.70 KMల పొడవుకు 12.00 KMలు. సుమారు టెండర్ విలువ: రూ. 21,69,47,854/- EMD.:రూ. 12,34,700/-
నెలల్లో పూర్తి కాలం: నెలల్లో 12 నిర్వహణ కాలం: 3 నెలలు లేదా ఒక వర్షాకాలం

వరుస నెం.: 07 ఇ-టెండర్ నెం.: 43_S_SC_23_OT పని పేరు: KZJ KI విభాగం: KZJ-KI విభాగంలో (మొత్తం-59 యూనిట్లు) 3వ లైన్ పనులకు సంబంధించి స్టాఫ్ క్వార్టర్స్ ప్రతిపాదిత నిర్మాణం. సుమారు టెండర్ విలువ: రూ. 23,23,80,410/- EMD.:రూ. 13,11,900/- నెలల్లో పూర్తి కాలం: 12 నెలల్లో నిర్వహణ కాలం: 36

1. టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనాలి మరియు మాన్యువల్ ఆఫర్‌లు ఏవీ పరిగణించబడవు.

2. కాబోయే టెండర్లందరూ ఆన్‌లైన్ చెల్లింపులు / BG ద్వారా మాత్రమే EMDని చెల్లించాలని అభ్యర్థించారు.

3. ఎటువంటి కారణం చూపకుండా టెండర్‌ను రద్దు చేసే హక్కు రైల్వేకు ఉంది.

4. కాబోయే టెండర్లందరూ DGYLVHG WR JHW *67,1 LGHQWLNFDWLRQ నంబర్లు మరియు వారి ఆఫర్‌తో పాటు సమర్పించండి.

**Sr.DEN/Co-ord/సికింద్రాబాద్**

**Open e-Tender Notice No. Dy.CE/GS/SC/10/2023/OT, Dt. 21.03.23** PUB/0286

భారత రాష్ట్రపతి కోసం మరియు తరపున, దిగువ సంతకం చేసినవారు 12-04-2023న 14.00 గంటల వరకు క్రింది పనుల కోసం ఇ-టెండర్‌ను ఆహ్వానిస్తారు

వరుస నెం..1 e-Tender No.: 10_GS_SC_23_OT పని పేరు.: సికింద్రాబాద్ డివిజన్: హైటెక్ సిటీ, హఫీజ్‌పేట్ & కరీంనగర్ రైల్వే స్టేషన్లు - (SW-I): ర్యాంప్‌లతో 12 మీటర్ల వెడల్పు గల FOBల ఏర్పాటు, (SW-II ): COPల కేటాయింపు, (SW-III): అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద లిఫ్ట్‌లు (సివిల్ పోర్షన్) ఏర్పాటు. . ఇంచుమించు. టెండర్ విలువ: రూ. 429814427/- EMD: రూ. 2299100/- నెలల్లో పూర్తి చేసే కాలం: నెలల్లో 10 నెలల నిర్వహణ కాలం: 36 నెలలు

1. టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనాలి మరియు మాన్యువల్ ఆఫర్‌లు ఏవీ పరిగణించబడవు.

2. కాబోయే టెండర్లందరూ ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే EMDని చెల్లించాలని అభ్యర్థించారు.

3. ఎటువంటి కారణం చూపకుండా టెండర్‌ను రద్దు చేసే హక్కు రైల్వేకు ఉంది.

4. కాబోయే టెండర్లందరూ GSTIN గుర్తింపు సంఖ్యలను పొందాలని మరియు వారి ఆఫర్‌తో పాటు సమర్పించాలని సూచించారు.

**డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, గతి శక్తి, సికింద్రాబాద్.**

**A0401**

**తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్** http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.

# ఆడపిల్లల పట్ల వివక్షకు తావు లేకుండా, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి: జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా




అమలాపురం మార్చి24 ప్రజాపాలన ప్రతినిధి: ఆడపిల్లల పట్ల వివక్షకు తావు లేకుండా భ్రూణ హత్యలు నివారణకై గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయా లని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కమిటీ సభ్యులను ఆదేశించారు శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో డిఎం అండ్ హెచ్ ఓ అధ్యక్షతన లింగ నిర్ధారణ నిషేధ చట్టం 1994 అమలుపై మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ, సలహా కమిటీ సమావేశం సభ్యు లతో నిర్వహించారు. ముందుగా అజెండాలోని ప్రతిపాదించిన అంశాలను అధికారులతో సమీ క్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ పిండ ఆరోగ్య స్థితిగతులు పరిశీలన కొరకు వినియోగించే వైద్య పరీక్షలను ఎట్టి పరిస్థితుల లోనూ లింగ నిర్ధారణ కొరకు దుర్విని యోగం కాకుండా అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం తోపాటుగా డెకాయ్ ఆపరేషన్లు నిబంధనల మేరకు నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు. లింగ నిర్ధారణను వెల్లడిస్తున్న సౌండ్ స్కానింగ్ కేంద్రాలపై చర్యలు తీసుకోవడంతో పాటు సక్రమంగా రికార్డులు నిర్వహించని కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని డిఎం అండ్ హెచ్ ఓ ని ఆదేశించారు. ఆడ శిశువు పట్ల వివక్షతతో ఆడపిల్లని తెలియ గానే భ్రూణ హత్యలకు పాల్పడడాన్ని నిలువరించాలని, అల్ట్రా సౌండ్ కేంద్రాల వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించు కోవడం చట్ట రీత్యా నేరమని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగ ని ర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు చట్ట ప్రకారం తీసుకోవాలని ఆయన కమిటీ సభ్యులకు సూచించారు. జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సి సెక్షన్ ఆపరేషన్లు అనగా సుఖప్రసవాలు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ సిజేరియన్ చేయటం పై డెకాయ్ ఆపరేషన్లు తనిఖీలు ఆడిట్లు నిర్వహించాలని డిఎం అండ్ హెచ్ ఓ ని ఆదేశించా రు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం ఫిర్యాదుల కొరకు జిల్లా కలెక్టరేట్ స్థాయిలోను డిఎంహెచ్ఓ కార్యాలయంలోనూ టోల్ ఫ్రీ నెంబర్ను త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు కమిటీ సభ్యులు గ్రామ మండల డివిజన్ స్థాయిలలో కూడా అనధికారికంగా జరుగుతున్న అబార్షన్లను గుర్తించి లింగ నిర్ధార ణ నిషేధిత చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు, ప్రతి స్కానింగ్ సెంటర్ లోను పీసీ, పీఎన్డీటీ చట్టానికి సంబంధించిన బోర్డులను, వాల్ పోస్టర్లను, వివరాలతో ప్రధాన కూడళ్ళలలో తప్పనిసరిగా ప్రదర్శిస్తూ ఆడపిల్లల పట్ల వివక్షతను రూపు మాపుతూ స్త్రీ పురుష లింగ నిష్పత్తి సమానత్వ సాధన ద్వారా ఆరోగ్యకర సమాజ స్థాపనకు పాటుపడాలన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో లింగనిర్ధారణ నిషేదిత చట్టం అమలు విధి విధానాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు. అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పరిధిలోని లక్ష్యాల సాధనకు పటిష్టమైన చర్యలు గైకొనాలన్నారు. లింగ వివక్షతకు తావు లేకుండా చర్యలు గైకొని లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిసారిం చాలని స్పష్టంచేశారు నిబంధనలు ఉల్లంఘించిన వారి యంత్రాలు మరియు పరికరాలను స్వాధీనం చేసుకోవడం అదేవిధంగా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. స్త్రీ పురుష సమాన నిష్పత్తి సాధనకు అందరూ బాధ్యత వహించాలన్నారు. స్థానికంగా ఉన్న రోహిణి సంతాన సాఫల్య కేంద్రానికి మరియు కొత్తపేటలో ఉన్న భాస్కర్ సంతాన సాఫల్య కేంద్రానికి అనుమ తి ఇవ్వడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి కె లత మాధురి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సత్యనారాయణ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని జీవి సత్యవాణి,, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. లక్ష్మీనారాయణ, ప్రసూతి వైద్యులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన బొమ్మి ఇజ్రాయేలు కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అడపా మోహన్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 24 (ప్రజాపాలన ప్రతినిధి,): ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన బొమ్మి ఇజ్రాయేల్ కు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అడపా మోహన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా అడపా మోహన్ మాట్లాడుతు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కు చెందిన బొమ్మి ఇజ్రాయేల్, గతంలో వైసీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి, మాదిగ పొలిటికల్ జేఏసీ ఛైర్మన్ గా వ్యవహరించరని,అతనికి శాసన సభ్యుల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైసీపీ అధిష్టానం పేరు ఖరారు చెయ్యడం ఎమ్మెల్సీగా విజయం సాధించిన విషయం అందరికి విధితమే,బొమ్మి ఇజ్రాయేల్ అంచెలంచెలుగా గ్రామ ఉపసర్పంచ్ నుంచి శాసన మండలి ఎమ్మెల్సీ వరకు బొమ్మి ఇజ్రాయేల్ ఎదిగారు.మాదిగ దండోరా ఉద్యమ సమయం నుంచి యాక్టివ్గా రాజకీయాల్లో ఉన్న ఇజ్రాయేల్..అంబేద్కర్ ఆర్గనేజేషన్ లోను పనిచేశారు. ఇజ్రాయేల్ స్వస్థలం అమలాపురం నియోజకవర్గంలోని అల్లవరం మండలం గోడి గ్రామం. గతంలో గోడి గ్రామ ఉపసర్పంచ్గా పనిచేసిన ఇజ్రాయేల్.. వైసీపీ పార్టీలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలతో పరిచయాలు సత్సంబంధాలు ఉన్నాయని అన్నారు, విద్యార్థి దశలోనే,1995లో ఎస్కేబీఆర్ కళాశాలలో ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్కు అధ్యక్షునిగా పనిచేశారని ఇటువంటి వారు పెద్దల సభకు ఎన్నిక అవుడం శుభ పరిణామమని,పెద్దల సభలో ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల గొంతుకలను వారి ఆకాంక్షల మేరకు పని చెయ్యాలని కోరారు,అదేవిధంగా ఎస్సి మాదిగ సామాజిక వర్గానికి అవకాశం కల్పించినందుకు జగన్మోహన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .

## అక్కడ అక్క విజయం.. ఇక్కడ తమ్ముళ్లు బైక్ ర్యాలీ



గోకవరం ప్రజాపాలన మార్చ్ 24: ఊహించని విధంగా ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా తెలుగు దేశం పార్టీ తరపున పోటీ బరిలో నిలిచి అనూహ్యంగా విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కంచమర్తి అనురాధ కు మద్దతుగా శుక్రవారం మండల కేంద్రమైన గోకవరంలో గ్రామ పంచాయతీ నుండి మెయిన్ రోడ్డు మీదగా తాసిల్దార్ కార్యాలయం వరకు తెలుగు తమ్ముళ్లు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ సైకో పాలన పోవాలి సైకిల్ పాలన రావాలి అంటూ భారీ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆనందోత్సవాలు జరుపుకున్నారు. అనూహ్యంగా టిడిపికి విజయం చేకూర్చడం రాష్ట్రానికి శుభ పరిణామమని, వైసిపి ప్రభుత్వం మీద రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుబాటు మొదలైందని, వైసీపీ ఎమ్మెల్యేలకే జగన్ మీదనమ్మకం లేక టిడిపికి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని రక్షించారని తెలిపారు. రాబోయే కాలమంతా జగన్ కు గడ్డు రోజులేనని, రాష్ట్రానికి పట్టిన శని ఎప్పుడు వదులుతుందో అని రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. 2024 లో టిడిపి గెలుపు తథ్యమని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రంపయర్రంపాలెంలో ప్రముఖ రంగస్థలం కళాకారుడు తోట కు పౌర సన్మానం



గోకవరం ప్రజాపాలన మార్చ్ 24ప్రముఖ రంగస్థలం కళాకారుడు తోట నాగేశ్వరరావుకి గ్రామ ప్రజలు సమక్షంలో శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదిన సందర్భంగా పౌర సన్మానం చేసినట్లు విశ్వహిందూ పరిషత్ రాజమహేంద్రవరం జిల్లా ప్రచార ప్రముఖ్ ఉంగరాల ఆదివిష్ణు తెలిపారు. గోకవరం మండలం రంపయర్రంపాలెం గ్రామంలో శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదిన సందర్భంగా గ్రామానికి చెందిన ప్రముఖ రంగస్థల కళాకారులు తోట నాగేశ్వరరావు కి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు సమక్షంలో భజన కళాకారుల బృందాలు సన్మానం చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ రాజమహేంద్రవరం జిల్లా ప్రచార ప్రముఖ్ ఉంగరాల ఆదివిష్ణు మాట్లాడుతూ తోట నాగేశ్వరరావు అతి సామాన్య కుటుంబంలో పుట్టి కళా రంగంపై మక్కువతో ఎన్నో వ్యాయి ప్రయాసలకు కోర్చి కఠోర సాధన చేసి రంగస్థలంపై అడుగుపెట్టి మహాకవి కాళిదాసు నాటకంలో విజయవర్మగా, కురుక్షేత్రం నాటకంలో అర్జునుడిగా, శ్రీ రామాంజనేయ యుద్ధం నాటకంలో నారదుడిగా అనేక పాత్రలు పోషించి కళామ్మతల్లి ముద్దు బిడ్డ గా, కళాభిమానుల ప్రశంసలు అందుకుని రంపయర్రంపాలెం గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చి గ్రామానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రముఖ రంగస్థల కళాకారులు తోట నాగేశ్వరరావు ను ప్రతి యువ కళాకారుడు ఆదర్శంగా తీసుకోవాలని ఆదివిష్ణు పిలుపునిచ్చారు. పౌర సన్మాన గ్రహీత తోట నాగేశ్వరరావు మాట్లాడుతూ తను నాటక రంగంలో అడుగుపెట్టడానికి స్ఫూర్తినిచ్చిన దివంగత కసిరెడ్డి సత్యనారాయణ అని ఆయన ప్రోత్సాహంతోనే కళాకారుడిగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల వెంకటేశ్వరరావు, సత్యం పెద్దబ్బులు, పప్పు రాఘవులు, పాటి సత్తిబాబు, పాటి సత్యనారాయణ, తోట ఆంజనేయులు, తోట శివన్నారాయణ, భజన కళాకారులు కసిరెడ్డి వీరభద్రం, గంటా చిలకయ్య, దాకారపు నూకరాజు, సేలం కృష్ణ , దొడ్డ పెద్దకాపు, సూర్యనారాయణ , వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం




పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 24 (ప్రజాపాలన ప్రతినిధి,): పల్నాడు జిల్లా క్షయ నియంత్రణ అధికారి వారి ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం మార్చ్ 24న ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట పల్నాడు బస్టాండ్ పాత ఏరియా హాస్పిటల్ నందు జిల్లా రెవెన్యూ అధికారి వినాయక రావు గారు జెండా ఊబి ర్యాలీని ప్రారంభించారు ఈ ర్యాలీలో గౌరవ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శోభారాణి గారు అలాగే క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ పద్మావతి గారు అలాగే ఆల్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ అందరూ పాల్గొన్నారు ర్యాలీ శివుడు బొమ్మ సెంటర్ మీదుగా మున్సిపాలిటీ ఆఫీసు జిల్లా కోర్ట్ రెవిన్యూ ఆఫీస్ మీదుగా సాగింది. ఈ సందర్భంగా ర్యాలీ ఉద్దేశించి పల్నాడు జిల్లా రెవెన్యూ అధికారి వినాయక రావు గారు మరియు జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ పద్మావతి గారు అలాగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి శోభ రాణి గారు మాట్లాడుతూ క్షయ వ్యాధి ప్రమాదకరమైన వ్యాధి అయినప్పటికీ పూర్తి చికిత్స ఉందని మందులు ప్రభుత్వం వారి ఉచితంగా ఇస్తారు.జిల్లాలో ఉన్న ప్రతి పిఎసి సిహెచ్సి నందు మిషన్స్ సమరియు డీఎంసీలు అందుబాటులో ఉన్నాయని ఎవరికైనా సరే రెండు వారాలు నుంచి దగ్గు జలుబు,గల్లా లో రక్త బడుట ఛాతి లో మార్పు ఉండట బరువు తగ్గుట ఈ లక్షణాల్లో ఏ ఒక్క లక్షణం ఉన్నా సరే గల్ల టెస్ట్ చేసుకోవాలని చెప్పి సూచించారు అలానే క్షయ్ వ్యాధిగ్రస్తులకి గవర్నమెంట్ వారు ప్రతి నెల ఆర్థిక సహాయం కింద 500 రూపాయలు ప్రొవైడ్ చేస్తుంది. ఇది కాకుండా ప్రధానమంత్రి టీబీ ముక్త భారత అభియాన్ ప్రోగ్రామ్ కింద మన గౌరవ జిల్లా కలెక్టర్ గారు ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాలోని 1234 మంది డోనార్స్ ని ఐడెంటిఫై చేసేసి 1781 మంది టీబీ పేషెంట్లను దత్తత తీసుకొని ప్రతి నెల వాళ్ళందరికీ నిక్షయ మిత్ర ప్రోగ్రామ్ ద్వారా 1200 మందికి ఫుడ్ బాస్కెట్స్ పంపిణి చేసారు..

## ముస్లిం సోదరులందరికీ రంజాన్ మాసం ప్రారంభ శుభాకాంక్షలు

### రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ: దైవం పట్ల విధేయతతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టి నిత్యం ఆధ్యాత్మిక ప్రపంచంలో ఈద్ జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ నియమాలు ముస్లింలతో పాటు సర్వమానవాళికి అనుసరణీయమని.. సన్మార్గ జీవన విధానానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. తొలి రోజున ఉపవాస దీక్షలు పూర్తి చేసిన ముస్లిం సోదరులకు ప్రత్యేకించి శుభాకాంక్షలు చెప్పారు. మహనీయుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించినది రంజాన్ మాసంలోనే కావడంతో ముస్లింలు ఈ నెలకు అత్యంత ప్రాముఖ్యతనిస్తారని మల్లాది విష్ణు అన్నారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు దానధర్మాల ద్వారా ఖర్చు చేస్తూ.. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపేందుకు చేసే కఠోర దీక్షే రంజాన్ ఉపవాస దీక్ష అని ఆయన పేర్కొన్నారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా మసీదుల వద్ద మౌలిక సదుపాయాలతో పాటు నిరంతరం విద్యుత్ సరఫరా కలిపించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## జెడ్. రాగంపేట గ్రామంలో డాక్టర్. వై .ఎస్ .అర్ కంటివెలుగు కార్యక్రమం



గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామ సర్పంచ్ కందుల చిట్టిబాబు ఆధ్వర్యంలో సచివాలయం లో శుక్రవారం వై ఎస్ అర్ కంటివెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి జెడ్. రాగంపేట, గ్రామానికి చెందిన వృద్ధులు, కంటిసమస్యలున్నవారు, ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో 30మంది పాల్గొనడం జరిగింది. వచ్చినవారికి కంటి పరీక్షలు నిర్వహించి 25మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరిగింది. ఒక 5మందికి ఆపరేషన్ నిమిత్తం గవర్నమెంట్ హాస్పిటల్ కి పంపించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆప్తల్మిక్ ఆఫీసర్ ఎన్.వీరబాబు. ఏ ఎన్ ఎమ్ కే.లక్ష్మీ, ఎమ్ ఏల్ హెచ్ పీ. బి.జయశ్రీ మరియూ ఆశావర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## చిందేపల్లి గ్రామస్తులను గృహ నిర్బంధించిన పోలీసు బలగాలు



ఏర్పేడు ప్రజాపాల ప్రతినిధి :ఏర్పేడు మండలం చిందేపల్లి గ్రామస్తులను గృహ నిర్బంధించిన పోలీసు బలగాలు. చిందేపల్లి గ్రామ ప్రజలకు కొన్ని సంవత్సరాల నుండి ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ మీదుగా కాళహస్తి వెళ్లే మార్గాన్ని కంపెనీ యాజమాన్యం ఆర్ అండ్ బి రోడ్డును మూసివేయడంతో ప్రజలకు, కంపెనీ యాజమాన్యానికి మధ్య గత కొన్ని రోజులుగా వాగ్వాదం జరుగుతూనే వచ్చింది. రహదారి కోసం గ్రామ ప్రజలు పోరాడుతూనే ఉన్నారు.ఈరోజు గ్రామంలోకి పోలీసు బలగాలు వచ్చి ప్రజలను గ్రామ నిర్బంధం చేశారు. దీనికి ప్రజలు మరియు సిపిఎం నాయకులు రంగయ్య గ్రామ పెద్దలు సుబ్రహ్మణ్యం రెడ్డి ,చంగల్ రాయులు ,ఈశ్వరయ్య, గ్రామస్తులు మాట్లాడుతూమా గ్రామానికి వచ్చే మార్గం యథాతథంగా చేసే వరకు పోరాడుతూనే ఉంటామని ,మా గ్రామానికి వెళ్లే రహదారి కోసం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని వాపోతున్నారు. దీనిపై కలెక్టర్ గారి వెంటనే స్పందించి తగిన న్యాయం చేస్తారని ప్రజలు కోరుతున్నారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకి 3నెలలు సమయంపెంచాలి




పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 25( ప్రజాపాలన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కోసం ఇచ్చిన 85 రోజుల సమయం సరిపోదు , మరో 3 నెలల అదనపు సమయం ఇవ్వాలని పల్నాడు జిల్లా టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు డిమాండ్ చేశారు. గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష క్వాలిఫై అయిన అభ్యర్థులు ప్రిపరేషన్ కోసం కేవలం 85 రోజులే ఇచ్చారని, ఏడు పేపర్లు ప్రిపేర్ కావడానికి ఈ సమయం చాలదని పేర్కొన్నారు. మెయిన్స్ పరీక్షకు అన్ని అంశాలలో అవసరమైన లోతైన జ్ఞానం, లోతైన విశ్లేషణ చేసేందుకు ఈ మూడు నెలల సమయం సరిపోదని వివరించారు. మెయిన్స్ పరీక్షకు మరో మూడు నెలల అదనపు సమయం పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కొత్తవారితోపాటు, ఉద్యోగాలు చేసుకుని గ్రూప్-1 రాసేవారికి ఈ అదనపు సమయం ప్రిపేర్ కావడానికి ఎంతో ఉపయోగపడుతుందని ఈ రాష్ట్రా ప్రభుత్వాన్ని నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు నరసరావుపేట నియోజకవర్గం అధ్యక్షులు యేనుగంటి భార్గవ్ సాయి , పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ ముచ్చు వీరయ్య ,అధికార ప్రతినిధి దైవ చినబాబు , కార్యదర్శి అబ్దుల్లా మరియు టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు...

## జనసేన నాయకులు విష్ణు మొలకల చంద్రమోహన్ ను పరామర్శించిన గాదె మధుసూదన రెడ్డి



బాపట్ల జిల్లా ప్రజా పాలన మార్చి 24.: మెగాస్టార్ చిరంజీవి వీరాభిమాని ఉమ్మడి గుంటూరు జిల్లాల అఖిల భారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు విష్ణుమొలకల చంద్రమోహన్ సతీమణి నాగమణి ఉగాది రోజున ఆకస్మికంగా మృతి చెందినారు. నాగమణి గామ మరణ వార్త తెలుసుకొని ఈరోజు వైఎస్ఆర్సిపి బాపట్ల నియోజకవర్గ నాయకులు గాదె మధుసూదన్ రెడ్డి విష్ణు మొలకల చంద్రమోహన్ నివాసానికి వెళ్లి చంద్రమోహన్ కుటుంబ సభ్యులను ఓదార్చి నాగమణి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారులిఈ కార్యక్రమంలో జిట్టాస్ ఎంక్లేవ్ అధినేత జిట్టా శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చింతా కిషోర్ కుమార్, దోనేపూడి ప్రసన్నకుమార్ కొత్త విజయ్ తదితరులు పాల్గొని ఇష్టం మొలకలు చంద్రమోహన్ ను పరామర్శించారు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీబీ అంతం.. అదే మన పంతం!

**నల్లజర్లలో ప్రతిజ్ఞ చేసిన వైద్య ఉద్యోగులు**



నల్లజర్ల: ప్రజాపాలన ప్రతినిధి: టీబీ అంతం అదే మన పంతం అంటూ నల్లజర్లలోని ప్రభుత్వాసుపత్రి వైద్య ఉద్యోగులు శుక్రవారం ప్రతిజ్ఞ చేశారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆసుపత్రి ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంలో నేను స్వచ్ఛందంగా చురుగ్గా పాల్గొంటానని, క్షయ వ్యాధితో బాధపడుతున్నా వారికి చికిత్స కొరకు సరైన మార్గం చూపిస్తానని, క్షయ వ్యాధి లక్షణాలు గురించి అందరికీ అవగాహన కలిగిస్తానని ఈ సందర్భంగా వారు ప్రతిజ్ఞ చేశారు. క్షయ వ్యాధి మందులు పూర్తి కాలం వాడాలని, అప్పుడే క్షయ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని, వ్యాధికి సంబంధించిన అన్ని పరీక్షలు, చికిత్స పూర్తిగా ఉచితంగా లభిస్తుందనే అందరికీ తెలియచేస్తానని, క్షయ వ్యాధి అంతానికి అందరితో కలిసి పనిచేస్తానని ఈరోజు ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ సందర్భంగా నా మనస్సాక్షిగా ప్రమాణం చేస్తున్నానని వైద్య ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో నల్ల జర్ల ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారులు డాక్టర్ తెల్లం గంగాధరరావు, డాక్టర్ మహ్మద్ సిరాజ్ ఉద్దీన్ పాల్గొనగా, ఆసుపత్రి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కలిదిండి వెంకట చంద్రశేఖరరాజు ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రికి వైద్యం నిమిత్తం వచ్చిన వారికి క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## వ్యక్తి ఆత్మహత్య



టీ నర్సాపురం ప్రజాపాలన ప్రతినిధి: : నర్సాపూరం మండలం వీరభద్రవరం గ్రామానికి చెందిన నైనారపు బ్రహ్మయ్య అను అతను, తాను పనిచేస్తున్న రైతు పొలం, తిరుమలదేవిపేట గ్రామ పొలంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మరణించారు, అతనికి భార్యజ్యోతి, ఒక అమ్మాయి అంజలి , ఒక అబ్బాయి చందు ఉన్నారు,కుమారుడు చందు తన తండ్రికి అప్పుడప్పుడు విపరీతమైన కడుపునొప్పి వస్తుందని తాను ఏదో కరోజు బలవంతంగా ఏదో ఒకటి చేసుకుని చనిపోతానని చెప్పారని 23 .3.2023 న రాత్రి 7: 30 గంటలు మళ్లీ కడుపునొప్పి ఎక్కువగా రావడం వలన తాను పనిచేస్తున్న రైతు పొలంలో ఉరి వేసుకొని చనిపోయారని ఎవరి మీద అనుమానం లేదని మృతుడి కుమారుడు చందు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని టీ నర్సాపురంఎస్సై కె. సతీష్ కుమార్ తెలిపారు.

## పవిత్ర రంజాన్ మాసములో రక్తదానం సేవాకార్యక్రమాలు విస్తృతంగా కోనసాగిస్తాం: డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్



అన్నమయ్య జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: రాయచోటి పట్టణం రామాపురం మండలము కి చెందిన సోరోజా అనే స్త్రీ కి రక్తము అవసరం గాక డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ ని సంప్రదించగా అల్లాబ ఖష్ అనే డిగ్రీ చదువుతున్న విద్యార్థి చే రక్తదానము చేయించిన హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ బ్లడ్ మోటివేటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ మరియు కమిటీ సభ్యులు మహమ్మద్ రిజ్వాన్ ఆసిఫ్ పాల్గొన్నారుఈ రోజు స్వచ్ఛముగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన రియల్ హీరో అల్లాబఖష్ కి హృదయ పూర్వక ధన్యవాధములు.

## గుండె మడకల గ్రామానికి కాకర్ల సురేష్ వరాల వెల్లువ



ఉదయగిరి : ప్రజాపాలన ప్రతినిధి: వింజమూరు మండలం గుండెమడకల గ్రామంలో శుక్రవారం కాకర్ల సురేష్ వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు అందులో భాగంగా గ్రామంలో సుమారు 250 కుటుంబాలు గొర్రెల పెంపకాన్ని వృత్తిగా ఎంచుకొని జీవిస్తున్నారు. ఎండాకాలం గొర్రెలకు తాగునీరు లేక వాటి పెంపకం కష్టతరమైన సందర్భంలో కాకర్ల సురేష్ గ్రామంలో బోరు ఏర్పాటు చేసి నీటిని నిల్వ ఉంచేందుకు అవసరమైన నీళ్ల తొట్టిలు సిమెంటు ఫ్లోరింగ్ ప్లాట్ఫారం పనులను కాకర్ల ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేశారు. అనంతరం అంగవైకల్యంతో బాధపడుతున్న గాలి వెంకట నరసయ్యను పరామర్శించి పదివేల రూపాయలు తక్షణ ఆర్థిక సాయం అందించారు. గ్రామంలో థైరాయిడ్ సమస్యతో బాధపడుతున్న ఆనాటి కొండమ్మకు 10వేలు ఆర్థిక సహాయం అందించారు. బీసీ కాలనీలో పుట్టుకతో కళ్ళు కనిపించని బత్తుల పవన్, అభిరాములకు 20, వేలు ఆర్థిక సహాయం చేశారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న బత్తుల సంజీవయ్య కు 5వేల రూపాయలు, వేమూరి లక్ష్మికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకర్ల సురేష్ వెంట మాజీ సర్పంచ్ బత్తల శ్రీను, ఉదయ భాస్కర్ రెడ్డి, గాలి నర్సప్ప నాయుడు, కరణం సింహాద్రి, డీసీ పల్లి టొబాకో గ్రోఅర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దారపనేని సుబ్బానాయుడు, చెరుకూరి చంద్రమౌళి, చెరుకూరి వెంకయ్య నాయుడు, ఆనాటి కొండలరావు తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ‘ఉపా’ అత్యంత అమానుష చట్టం..

**ఓపిడిఆర్ పత్రిక ‘జస్టిసియ’ ఆవిష్కరణ సభలో ప్రొఫెసర్ యన్ అంజయ్య,**



గుంటూరుప్రజాపాలన ప్రతినిధి: ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ కేంద్ర కమిటీ పీరియాడికల్ ‘జస్టిసియ’ తొలి సంచిక మరియు ‘ఉపా’-చట్ట వ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం ప్రత్యేక సంచిక ను ఆచార్య న్జాన విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ యన్.అంజయ్య విజయవాడ గాంధినగర్ ప్రెస్ క్లబ్ లో షహీద్ భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా 23 మార్చి 2023 న ఆవిష్క రించారు.ఓపిడిఆర్ జాతీయ అధ్యక్షుడు చిగురుపాటి భాస్కరరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రొఫెసర్ అంజయ్య తన సందేశం లో: నిజానికి ‘ఉపా’ ఒక క్రూరమైన చట్టమనీ, ఇది ఆధునిక నేర న్యాయ శాస్త్రం యొక్క ప్రాథమిక సిద్ధాంతాలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని అన్నారు. ఈ చట్టం ప్రకారం, జాతీయ భద్రత ముసుగులో,పౌరుల యొక్క అన్ని ముఖ్యమైన ప్రజాస్వామిక హక్కులను ు స్వేచ్ఛగా మాట్లాడటం, భావవ్యక్తీకరణ మరియు సంఘాన్ని ఏర్పాటు చేయ డం లాంటి నాగరిక హక్కు లను వినియోగించు కోవ డాన్ని పూర్తి ఏకపక్షంగా, నిరంకుశంగా అరికట్టే అధికారంను ప్రభుత్వం తనకుతానే దఖలు పరుచు కుందన్నారు. ఈ చట్టం ప్రకారం ప్రభుత్వం ఏ వ్యక్తినైనా యథేచ్ఛగా ‘ఉగ్రవాదిగా’ పేర్కొనవచ్చు మరియు గణనీయమైన సాక్ష్యా ధారాలను అందించకుండా నే ఆమెను/అతన్ని అరెస్టు చేయగలదనేది కఠోర వాస్తవమని తెలియ జేసా రు.

‘ఉపా’ ప్రకారం – నిందితు డు, తాను నిర్దోషినని తానే నిరూపించుకోవాలి.

ఇది సహజ న్యాయ సూత్రా లకు పూర్తిగా విరుద్ధం మరియు పూర్తిగా ఉల్లంఘించడమేనని మరియు నిందితుడు దోషి అని నిరూపించబడే వరకు అతను లేదా ఆమె నిర్దోషి అనే న్యాయ సూత్రంకు ప్రపంచంలోని ప్రతి ప్రజా స్వామ్య దేశం కృతనిశ్చ యంతో కట్టుబడి ఉండగా భారత ప్రభుత్వాలు ‘ఉపా’ మరియు అలాంటి చట్టాలు చేసి అత్యంత విచ్చల విడిగా అమలు చేయటం గమనిస్తే మన దేశ ప్రజాస్వామ్యం నేతి బీరకాయ మాత్రమే నని ఋజువు అయిందని చెప్పవచ్చుననీ అన్నారు. నిజమైన ప్రజాస్వామ్య విలువల ప్రచారం కోసం ఓపిడిఆర్ ప్రత్యేకంగా ఒక పత్రిక ను ప్రచురించడానికి పూనుకున్నందుకు అభినం దనలు తెలియజేస్తూ, పత్రిక ప్రచురణ నిరాటంకం గా కొనసాగాలని ఆకాంక్ష వ్యక్తం చేస్తూ, పత్రికకు ప్రజాస్వామ్యం వాదులంతా సహకరిస్తారని ఆశిద్దాం” అంటూ ముఖ్యం అతిథి ఆచార్య అంజయ్య తన సందేశం ముగించారు.పత్రిక నిర్వహణ సంపాదకులు మరియు ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ సహ కార్యదర్శి ప్రొఫెసర్ నరేన్ సింగ్ మాట్లాడుతూ: “జాతీయవాద ఉద్యమం ను నేరంగా పరిగణించ డానికి 1908, 1911 వంటి అణచివేత వలస శాసనాల తరహాలో ‘ఉపా’ చట్టం ను 1967 లో ప్రజా ఉద్యమాల అణచివేత కు కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం రూపొందించిం ది. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపా చట్టానికి అత్యంత అమానుష సవరణలు చేసి 2015- 2020 మధ్య 6 సంవత్సరాలలో 5924 కేసులు బనాయించి 8371 గురు ప్రజలను కటకటాల వెనక్కు నెట్టింది. 5 సంవ త్సరాల తర్వాత కూడా అత్యధికుల పై విచారణ పూర్తి కాలేదు, వారు ఎవరు బెయిలుపై విడుదల కాలేదు. విచారణ పూర్తయిన వారిలో నూటికి ముగ్గురికి కూడా శిక్షలు పడలేదు. అరెస్టు చేయ బడిన వారిలో అత్యధికు లు తరతరాల తమభూమి, నివాస ప్రాంతాలు మరియు జల వనరులను రక్షించు కోవడం కోసం ఉద్యమించి న పేదలు మరియు వారికి నైతిక మద్దతు తెలియ జేసిన ఫాదర్ స్టాన్ స్వామి ( విచారణ ఖైదీ గా జైలులో నే మరణించారు.), వరవరరావు, ప్రొఫెసర్ ఆనంద్ తెల్తుంబ్డె, గౌతమ్ నవలఖ లాంటి మేధావు లు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ఉపా, ఎన్.ఐ.ఎ., సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం లాంటి అన్ని కూర చట్టాల రద్దు కోసం దేశం లోని మేధావివర్గం మొత్తం మహా ఉద్యమం నిర్మించా లని” విజ్ఞప్తి చేసి ప్రొఫెసర్ నరేన్ సింగ్ తన ఉపన్యా సం ముగించారు.

## నాటి వారి త్యాగాలే నేటి మన జీవితాలు

**న్యూ ఇండియా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన భగత్ సింగ్ 92వ వర్ధంతి సభలో వక్తలు**



గోదావరిఖని ప్రజాపాలన ప్రతినిధి: :భగత్ సింగ్ 92వ వర్ధంతి న్యూ ఇండియా పార్టీ ఆధ్వర్యంలో మార్చి 23 బుదవారం సాయంత్రం గోదావరిఖని పార్టీ కార్యాలయంలో ఘనంగ నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పించి దేశానికి వారు చేసిన సేవలు మరియు త్యాగాలను స్మరించుకున్నారు వందేమాతరం అని నినదించారు. ఈ సందర్భంగా న్యూ ఇండియా పార్టీ అధ్యక్షులు జె వి రాజు, ఉపాధ్యక్షులు మాదరబోయిన నర్సయ్య , వేముల అశోక్, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి పాల్గొని మాట్లాడారు. విప్లవవీర కిశోరాలు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు భారత స్వతంత్ర ఉద్యమంలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన గొప్ప వీరులు అని కొనియాడారు. నాటి వారి త్యాగాలే నేటి మన జీవితాలు అని అన్నారు. భగత్ సింగ్ తన మిత్రులు భారతదేశానికి స్వాతంత్ర్యం తేవడంతో పాటు ఈదేశంలో ఉన్న కుల, మత, ఆర్థిక, సంస్కృతిక అంతరాలు తొలగి సమసమాజం ఏర్పడాలని కలలుగన్నారు అని గుర్తు చేశారు. దానికోసం వారు 23ఏళ్ల ప్రాయంలోనే ఉరి తాడుని ముద్దాడిన మహా దేశభక్తులు అని శ్లాఘించారు. నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదనికి వ్యతిరేకంగా పోరాటం చేసి నిజమైన జాతీయత దేశభక్తిని పెంపొందించారు అని అన్నారు. దేశంలో ఆకలి నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతుందని అని నేడు దేశంలో లక్షలాది మంది యువత దిక్కు తోచని స్థితిలో ఉన్నారు అని కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం ఉద్యమ ఆకాంక్షలను తుంగలో తొక్కి కుటుంబ పాలన సాగిస్తుందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు అని విమర్శించారు. పేపర్ లీకేజీతో విద్యార్థులు నిరుద్యోగులు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారన్నారు అని దాని ఫలితం వచ్చే ఎన్నికలలో తప్పనిసరిగా చూపిస్తారు అని జోష్యం అన్నారు. భగత్ సింగ్, రాజు గురు , సుఖదేవ్ ల స్ఫూర్తినీ యువకులు విద్యార్థులు నిరుద్యోగులు కొనసాగించాలి అని పిలుపునిచ్చారు. న్యూ ఇండియా పార్టీ అధ్యక్షులు జె వి రాజు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాదర బోయిన నర్సయ్య, వేముల అశోక్, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి, మహిళా నాయకురాలు గంట బబిత సోని , సామాజిక కార్యకర్త తెలంగాణ ఉద్యమకారుడు దేవి లక్ష్మి నర్సయ్య, న్యూ ఇండియా పార్టీ నాయకులు తోగరి బానేష్,నీరటి శంకర్, రాణవేని లక్ష్మణ్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ నెల ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు

**యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి.**



గోదావరిఖని మార్చి 24: ప్రజాపాలన ప్రతినిధి: ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా.. తెలుగు రాష్ట్రాల్లోని ముస్లిం సోదరులకు యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి శుభాకాంక్షలు తెలిపారు. మహనీయుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు నియమ నిష్ఠలతో ముస్లింలు కఠిన ఉపవాస వ్రతం ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారని జనగామ తిరుపతి అన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశం అని ఆయన వ్యాఖ్యానించారు.. కఠినమైన ఉపవాస దీక్ష(రోజా) ఆచరిస్తూ, దైవచింతనతో గడిపే ఈరంజాన్ మాసంలో ముస్లింలు తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు దానధర్మాల ద్వారా ఖర్చు చేయడం వారి సేవా నిరతికి నిదర్శనం అని పేర్కొన్నారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని ఆయన కొనియాడారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లింలు అందరికీ యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయులందరూ సోదర భావంని పెంపొందించుకుంటు అన్ని మతాలను పరస్పరం గౌరవించుకోవాలి అని కోరారు.

## రోడ్ల విస్తరణ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ జయరాం



నందిగామ ప్రజాపాలన ప్రతినిధి: నగర పంచాయత్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ జయరాం ది.24-03-2023 వ తేదీన పట్టణ అభివృద్ధిలో భాగముగా రోడ్ల విస్తరణ పనులను పరిశీలించారు. రోడ్ల విస్తరణలో భాగంగా అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మరియు తగు జాగ్రత్తలతో పాటు అధికారులకు తగు సూచనలు చేశారు. అంతేకాకుండా మెయిన్ రోడ్డు నందు గల గాంధీ బొమ్మ సెంటర్ నుండి చందర్లపాడు రోడ్డు వరకు మరియు గాంధీ సెంటర్ నుండి రామన్నపేట రోడ్డు వరకు జిఎస్బీ వేసి వేట్ మిక్స్ రోలింగ్ పనులను మరియు చందర్లపాడు రోడ్డు లో జరుగుచున్న ఎర్త్ వర్క్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఫణి శ్రీనివాసరావు గారు మరియు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఝాన్సీ గారు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శాస్త్రంపై విశ్వాసమే శ్రద్ధ



ప్రజాపాలన ప్రతినిధి: మన మహర్షులందరూ గొప్ప శాస్త్రవేత్తలని, వారు మనకందించిన ప్రతి సందేశంతో పాటు ఆయా శాస్త్రములపై విశ్వాసాన్ని కలిగి ఉండడమే శ్రద్ధ అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, ఔకు మండలం,జూనూతల గ్రామంలోని శ్రీ రామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా శుక్రవారం గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఆచారాలవెనుక ఉన్న ఆంతర్యాలను వివరించారు. గత మూడు రోజులుగా జరుగుతున్న ధార్మిక ప్రవచనాలకు, భజనలకు జూనూతల గ్రామంతో పాటు కె.ఎన్.పల్లి గ్రామస్తులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నెరవాడ వాస్తవ్యులు వి.రామసుబ్బారెడ్డి చేసిన ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. అర్చకులు శేషగిరిరావు భక్తులందరితో గోపూజ, కుంకుమార్చన చేయించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గ్రామపెద్దలు పోరెడ్డి భాస్కరరెడ్డి, అక్కసాని సూర్యనారాయణ రెడ్డి, చల్లా శ్రీనాథరెడ్డి, మూరం ప్రకాశ్ రెడ్డి,యం.రామసుబ్బన్న, హరి సర్వోత్తమ రెడ్డి, భజన బృందం అధ్యక్షుడు బోయ నాగేంద్రుడు, యం.రాముడు, చాకలి సూరప్ప, డి.వెంకటరమణ, గొల్ల కృష్ణుడు, కె.ఎన్.పల్లి భజన బృందం అధ్యక్షులు శివారెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## కార్మిక మహిళల కాళ్ళు కడిగి సత్కరించిన డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి



తిరుపతి: ప్రజాపాలన ప్రతినిధి: బసవ తారక మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం 4వ వార్డు కొర్లగుంటలో మహిళలను ప్రోత్సహిస్తూ ఏర్పాటు చేసిన సమావేశంలో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగా మునిసిపల్ కార్పొరేషన్లో కార్మికులుగా పనిచేస్తున్న మహిళల కాళ్ళు కడిగి సత్కరిస్తూ, చీరలు పంపిణీ చేసారు. భర్త చనిపోయిన మహిళలకు 10 వేల రూపాయల నగదును చెక్కుకు రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంకు చైర్మన్ కేతం జయచంద్ర రెడ్డి, కార్పొరేటరు పుల్లూరు అమర్నాథ్ రెడ్డి, తిరుపతి మునిరామిరెడ్డి, దూది కుమారి, కో ఆప్షన్ సభ్యులు రుద్రమరాజు శ్రీదేవి, టౌన్ బ్యాంకు డైరెక్టర్ జ్యోతి ప్రకాష్, కార్పొరేటర్ తిరుపతి మునిరామి రెడ్డి, పులికంటి గోపినాథ్ రెడ్డి, చిమటా రమేష్, కరాటే శీను, చక్రి, గఫూర్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



## సోషల్ మీడియాలో ఈ రికార్డు ఉన్న ఏకైక హీరోగా మహేష్!




టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా ఇప్పుడు దర్శకుడు త్రివిక్రమ్ తో అయితే ఓ భారీ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. మరి మహేష్ కి ఉన్న బాక్సాఫీస్ మార్కెట్ గాని అలాగే సోషల్ మీడియాలో లేదా ఆఫ్ లైన్ లో తన క్రేజ్ గాని ఏ రేంజ్ లో ఉంటాయో తెలుగు ఆడియెన్స్ కి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.అయితే సోషల్ మీడియాలో మహేష్ ఎప్పుడు నుంచో భారీ క్రేజ్ అండ్ ఫాలోయింగ్ ఉంది. ఇక ట్విట్టర్ లో అయితే లక్షకి పైగా లైక్స్ పోస్ట్ లు ఎన్నో ఉన్న ఏకైక హీరోగా కూడా మహేష్ ఉన్నాడు. మరి ఇంతటి క్రేజ్ ఉన్న మహేష్ సోషల్ మీడియాలో మరో క్రేజీ ఫీట్ సెట్ చేశారు. ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ అలాగే ఫేస్ బుక్ లలో 10 మిలియన్ ఫాలోవర్స్ కలిగిన ఏకైక టాలీవుడ్ హీరోగా మహేష్ ఇప్పుడు నిలిచాడు. రీసెంట్ గానే మహేష్ ఇన్స్టాగ్రామ్ లో 10 మిలియన్ ఫాలోవర్స్ ని హిట్ చేసాడు. దీనితో ఇలా మూడు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ లో 10 మిలియన్ ఫాలోవర్స్ ఉన్న హీరోగా అయితే తాను సౌత్ ఇండియా నుంచి నిలిచి అరుదైన రికార్డు సెట్ చేసాడు.

## దసరా' పై ధూమ్ ధామ్ రేంజ్ లో హైప్




నాచురల్ స్టార్ నాని హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్ గా తెరకెక్కిన లేటెస్ట్ యాక్షన్ రస్టిక్ మాస్ ఎంటర్టైనర్ మూవీ దసరా. శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన ఈ మూవీని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి భారీ స్థాయిలో నిర్మించారు. సింగరేణి బొగ్గు గనుల్లో పని చేసే కార్మికుల జీవితంలో సాగే కొన్ని ఘటనల ఆధారంగా మాస్ యాక్షన్ పాన్ ఇండియన్ మూవీగా దసరా తెరకెక్కింది. ఇప్పటికే ఈ మూవీ నుండి రిలీజ్ అయిన సాంగ్స్, టీజర్, ట్రైలర్ అన్ని ఆకట్టుకుని మూవీ పై మంచి అంచనాలు ఏర్పరిచాయి.మార్చి 30న పలు భాషల్లో ఈ మూవీ రిలీజ్ కి రెడీ అవుతోంది. విషయం ఏమిటంటే, ప్రస్తుతం దసరా కి సంబందించి పలు భాషల ప్రమోషన్స్ లో విరివిగా పాల్గొం టున్నారు నాచురల్ స్టార్ నాని, హీరోయిన్ కీర్తి సురేష్. అయితే ఈ సినిమాపై ఇప్పటికే యువత తో పాటు మాస్ ఆడియన్స్ లో కూడా మంచి క్రేజ్ ఏర్పడింది. మరోవైపు ప్రమోషన్స్ కూడా అదిరిపోతుండడంతో దసరా హైప్ ధూమ్ ధామ్ అనే రేంజ్ లో పెరగగా తప్పకుండా అందరి అంచనాలు అందుకుని మూవీ మంచి సక్సెస్ అందుకుంటుందని యూనిట్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

## వారసుడు తొలి సినిమాకి మాస్ రాజా ధుమ్మా!




మాస్ మహారాజా రవితేజ సోదరుడు రఘు తనయుడు మాధవ్ హీరోగా పరిచయమవుతోన్న సంగతి తెలిసిందే. నిన్నటి రోజున సినిమా లాంఛనంగా ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావు క్లాప్ కొట్టి..దర్శక నిర్మాతలకు స్క్రిప్ట్ అందించారు. డి. సురేష్ బాబు కెమెరా స్విచ్చాన్ చేసారు. ఇంకా ఈ కార్యక్రమంలో నిర్మాతలు బెక్కం వేణుగోపాల్-చదలవాడ శ్రీనివాసరావు-రఘు తదితరులు పాల్గొన్నారు.కానీ రవితేజ మాత్రం ఎక్కడా కనిపించలేదు. తనయుడు సినిమా లాంచింగ్ రోజునే రవితేజ కనిపించక పోవడంతో చర్చనీయాంశమైంది. తమ్ముడు కుమారుడుని దగ్గరుండి హీరోగా పరిచయం చేయాల్సిన బాధ్యత రవితేజ పై ఉంది? ఆయన మాత్రం ఎక్కడా కనిపించలేదు! అంటూ అంతా గుసగుసలా డుకున్నారు. రవితేజ కుటుంబం నుంచి ఓ హీరో వస్తున్నాడంటే? బోలెడంత హడావుడి ఉండాలి.కానీ అదెక్కడా కనిపించలేదు. వేడుక నిరాడంబరంగా జరిగిపోయింది. మరి రవితేజ అందుబాటులో లేక రాలేకపోయారా? లేక సెంటిమెంట్ గా భావించి రాలేదా? అన్నది తెలియదు. రవితేజ చాలా రేర్ గా మీడియా కంట పడుతుంటారు.తన సినిమా ఈవెంట్లకు తప్ప బయట ఈవెంట్లలో పెద్దగా కనిపించరు. గెస్ట్ గా ఆహ్వానించినా ఆయర రారు అన్న విమర్శ కూడా ఉంది. అయితే నేరుగా కుమారుడి సినిమా విషయంలో కూడా రవితేజ ధుమ్మా కొట్టడవే బాగోలేదంటూ అభిమానులు సైతం సోషల్ మీడియా వేదికగా కామెంట్లు పెడుతున్నారు.అయితే రవితేజ ట్విటర్లో మాత్రం మాధవ్ కి ఆల్ ది బెస్ట్ చెబుతూ ఓ పోస్ట్ చేసారు. కానీ హాజరు కాకపోవడానికి గల కారణాన్ని మాత్రం ఎక్కడా రివీల్ చేయలేదు. మరి రవితేజ రాకపోవడం వెనుక అసలు కారణం ఏమై ఉంటుందన్నది తెలియాలి. ఈ విషయంపై రఘు కూడా ఎక్కడా మాట్లాడింది లేదు. గతంలో రవితేజ సోదరుడు భరత్ యాక్సిడెంట్ కి గురై మరణించిన సమయంలోనూ రవితేజ ఎక్కడా కనిపించలేదు. అప్పట్లో ఈ అంశంపై పెద్ద ఎత్తున చర్చ సాగిన సంగతి తెలిసిందే.

## సుకుమార్ నిజంగా రియల్ గురు




టాలీవుడ్ లో లెక్చరర్స్ గా ఉద్యోగాలు చేసి తరువాత సినిమా ఇండస్ట్రీలోకి వచ్చి దర్శకులుగా సూపర్ సక్సెస్ అయిన వారు అంటే వెంటనే త్రివిక్రమ్ శ్రీనివాస్ సుకుమార్ పేర్లు వినిపిస్తాయి. ఈ ఇద్దరు దర్శకులు ప్రస్తుతం టాప్ లో ఉన్నారు. ఈ ఇద్దరిని కూడా టాలీవుడ్ లో గురూజీలు అంటూ ఉంటారు. అయితే సుకుమార్ మాత్రం గురూజీ అనే బ్రాండ్ కి పూర్తిగా న్యాయం చేస్తున్నాడు అనే మాట ఇప్పుడు టాలీవుడ్ సర్కిల్ లో వినిపిస్తుంది.సుకుమార్ దర్శకుడిగా మారి స్టార్ పొజిషన్ ఆశ్వాదించడమే కాకుండా తన దగ్గర అసిస్టెంట్ అసోసియేట్స్ గా చేస్తున్న వారిని కూడా తానే నిర్మాతగా మారి దర్శకులుగా పరిచయం చేస్తున్నాడు. మంచి కథలు ఉంటే విని వారికి దర్శకులుగా ప్రమోషన్ ఇస్తున్నాడు. అలాగే సుకుమార్ టీమ్ నుంచి మొదటిగా దర్శకుడు అయ్యింది పల్నాటి సూర్యప్రతాప్. కుమారి 21ఎఫ్ సినిమా కథని తానే అందించి సూర్య ప్రతాప్ ని దర్శకుడిగా పరిచయం చేశాడు. సుకుమార్ నిర్మాణ భాగస్వామిగా ఆ సినిమాని తీశాడు.తరువాత తన అసోసియేట్ అయిన బుచ్చిబాబు సానాని ఉప్పెన సినిమాతో దర్శకుడిగా పరిచయం చేశాడు. ఈ సినిమాని మైత్రీ మూవీ మేకర్స్ తో కలిపి సుకుమార్ నిర్మించడం విశేషం. ఈ సినిమాకి సుకుమార్ స్క్రీన్ ప్లే సపోర్ట్ చేయడం విశేషం. ఇక సుకుమార్ శిష్యులుగా ఇప్పుడు టాలీవుడ్ లో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న మరో ఇద్దరు దర్శకులు ఉన్నారు. అందులో ఒకరు శ్రీకాంత్ ఒదేల దసరా సినిమాతో దర్శకుడిగా మారాడు. మొదటి సినిమానే ఏకంగా 60 కోట్ల బడ్జెట్ తో పాన్ ఇండియా సినిమా చేయడం విశేషం. ఇక సాయి ధరమ్ తేజ్ హీరోగా తెరకెక్కుతున్న విరూపాక్ష అనే సినిమాతో కార్తిక్ దండు దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఈ సినిమాకి సుకుమార్ నిర్మాణ భాగస్వామిగా ఉండటం విశేషం. ఇది కూడా ఇంటరెస్టింగ్ స్టోరీతో తెరకెక్కుతుంది. ఏప్రిల్ లో రిలీజ్ కాబోతుంది. ఇక బుచ్చిబాబు ఇప్పుడు రామ్ చరణ్ తో పాన్ ఇండియా సినిమా చేయడానికి రెడీ అవుతున్నాడు. సూర్య ప్రతాప్ 18 పేజెస్ సినిమాతో సూపర్ హిట్ కొట్టాడు. ఇక శ్రీకాంత్ కార్తి దండు కూడా ఈ సినిమాల తర్వాత టాప్ దర్శకుల జాబితాలోకి వెళ్ళిపోతారు అనే మాట టాలీవుడ్ సర్కిల్ లో వినిపిస్తుంది. ఇలా సుకుమార్ తాను స్టార్ దర్శకుడు కావడమే కాకుండా తన శిష్యులని కూడా దర్శకులుగా ప్రమోట్ చేస్తూ రియల్ గురూజీ అనిపించుకుంటున్నాడు.

## ఛార్మింగ్ స్టార్ శ్రీకాంత్ కి సినిమా ఛాన్సులు అలా!




ఛార్మింగ్ స్టార్ శ్రీకాంత్ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. విలన్ గా ప్రారంభమై హీరోగా సక్సెస్ అయిన నటుడు. వెండి తెరపై హీరోగా ఓ వెలుగు వెలిగిన నటుడు. ఫ్యామిలీ హీరో అంటే ఒకప్పుడు దర్శకులకు శ్రీకాంత్..జగపతి బాబు లాంటి వారే ఆప్షన్. హీరోగా ఎన్నో సినిమాల్లో నటించి ఫ్యామిలీ హీరోగా ప్రత్యేకమైన గుర్తింపు ను దక్కించుకున్నారు.కుటుంబ నేపథ్యంగల సినిమాలకు ఆదరణ తగ్గడంతో శ్రీకాంత్ కూడా కెరీర్ పరంగా టర్నింగ్ తీసుకుని ముందుకెళ్తున్నారు. ప్రస్తుతం క్యారెకటర్ ఆర్టిస్ట్ గా- ప్రతి నాయకుడిగా నటిస్తున్నారు. పరిశ్రమతో ఆయన అనుబంధం దాదాపు మూడు దశాబ్దాలుగా సాగుతుంది. ఇప్పటివరకూ దాదాపు 100 సినిమాల్లో నటించారు . నేడు ఆయన పుట్టిన రోజు సందర్భంగా పరిశ్రమతో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.'నటుడిగా నా కెరియర్ 32 ఏళ్లను పూర్తిచేసుకోవడం నాకే ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఈ 32 ఏళ్లలో ఎప్పుడూ కూడా నేను అవకాశాల కోసం వెయిట్ చేయలేదు. వచ్చిన సినిమా చేసుకుంటూ వెళ్లాను. నా కెరీర్ లో ఎక్కడా గ్యాప్ లు కనిపించవు. ఇక సినిమాల్లోకి వద్దామని ప్రయత్నాలు చేస్తున్నప్పుడు కూడా నాకు ఆకలి కష్టాలు తెలియవు. ఇంటి దగ్గర నుంచి మా నాన్న డబ్బు పింపిస్తూనే ఉండేవారు. సినిమాల్లోకి ప్రవేశం దొరకుతుందా? లేదా? అని నాన్న అడిగితే రెండేళ్ళు గడవు అడిగాను. ఆ గడువు లోగానే నాకు అవకాశాలు వచ్చాయి. ఆ తర్వాత వెనుదిరిగి చూసుకోలేదు. నేను మంచి నటుడిని కావడం వల్ల నాకు అవకాశాలు వచ్చాయని చెప్పను. కానీ ఏనాడు ఏ నిర్మాతని గానీ..దర్శకుడిని గానీ ఇబ్బంది పెట్టలేదు. నాలో క్రమశిక్షణ..ప్రవర్తన తీరు చూసే ఎక్కువగా అవకాశాలు ఇచ్చారు.

## తమ క్రూ కి "లియో" టీం మాసివ్ రెస్పెక్ట్.!




ప్రస్తుతం దక్షిణాది సినిమా దగ్గర భారీ అంచనాలు ఉన్న లేటెస్ట్ చిత్రాల్లో కోలీవుడ్ అవైటెడ్ ప్రాజెక్ట్ "లియో" కూడా ఒకటి. ఇళయ దళపతి విజయ్ హీరోగా దర్శకుడు లోకేష్ కనగ రాజ్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న రెండో సినిమా ఇది కాగా ఈ రెండో సినిమా అని కాకుండా లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగమైన సినిమాగా ఇది వస్తుండడంతో అందరిలో క్రేజీ అంచనాలు దీనిపై నెలకొన్నాయి. మరి గత కొన్ని నెలల కితం సినిమా యూనిట్ అంతా కూడా కశ్మీర్ కి వెళ్లి షూటింగ్ స్టార్ట్ చేసిన సంగతి తెలిసిందే.మరి ఎట్టకేలకు అత్యంత కీలకమైన సినిమా షూటింగ్ ని అయితే మేకర్స్ కంప్లీట్ చేసేసారు. మరి అంతటి కష్టమైన షెడ్యూల్ అనేది తమ సిబ్బంది లేకండా జరిగేది కాదని వారి కష్టం అందరికీ తెలియాలని చిత్ర యూనిట్ ఒక స్పెషల్ వీడియో ని అయితే లేటెస్ట్ గా రిలీజ్ చేశారు. మరి మైనస్ డిగ్రీ లలో చిత్ర లియో క్రూ అంతా పడుతున్న కష్టం అంతా ఇంతా కాదు.దాదాపు కోలీవుడ్ నుంచే వెళ్లిన టెక్నీషియన్స్ అంతా ఆ విపరీతమైన చలిలో ఎంతో కష్టపడ్డారు. దీనితో వారి కష్టానికి మాసివ్ రెస్పెక్ట్ అందిస్తున్నామని టీం వారు ఈ వీడియోతో తెలిపారు. ఇక ఫ్యాన్స్ కోసం లాస్ట్ లో విజయ్ పై చిన్న బిట్ చూపించారు. అయితే ఈ వీడియోతో ఓ సినిమా కోసం తెర వెనుక కనిపించని ఎంతో మంది కష్టం ఇలా ఉంటుందా అని చాలా మందికి తెలుస్తుంది అని చెప్పాలి.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com